RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 132 పేజీలు: 08ఆదివారం26అక్టోబర్2025



## తులం బంగారంపై నిప్పులు చెరిగిన కవిత

ప్రజా గొంతుక డెస్క్ రైతన్నలకి ఎకరాకి రూ.50వేల పరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.నిజామాబాద్ జిల్లా నా మెట్టినిల్లు... ఎంపీగా ఎమ్మెల్సీగా నాకు పట్టం కట్టి నా రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టిన జిల్లా. ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడానికి ఇక్కడి నుంచే 'జాగృతి జనం బాట' ను ప్రారంభించడం సముచితంగా భావించాను. అంతే ఉత్సాహంతో నన్ను స్వాగతించి అక్కున చేర్చుకున్న నిజామాబాద్ జిల్లా ఆడబిడ్డలకు, అన్నదమ్ములకు, ఘన స్వాగతం పలికిన యువతకు నిండు హృదయంతో కృతజ్ఞతలు తెలుపుతున్నాను'అని కవిత చెప్పుకొచ్చారు. అంతేకాదు, నిజామాబాద్ లో తన ఓటమికి కుట్ర జరిగిందని కూడా కవిత ఈ సందర్భంగా వెల్లడించారు. 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా తాను 33 జిల్లాలు, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటనకు ఇక్కడినుంచేబయలుదేరుతున్నట్లు కవిత ప్రకటించారు.




## పత్తి అమ్మకాలు సీసీఐ వద్దే జరగాలి

ప్రజా గొంతుక డెస్క్ రైతులు దళారులు దగ్గర మోసపోకుండా సీసీఐ వద్ద మాత్రమే పత్తి అమ్మకాలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు.పంటల కొనుగోళ్లపై, తీసుకుంటున్న జాగ్రత్త చర్యలపై ఆయన సమీక్ష నిర్వహించారు. పత్తిలో తేమ శాతం తగ్గించి సరైన గిట్టుబాటు ధర (ఎంఎస్‌పీ) పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.



## ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు




ప్రజా గొంతుక డెస్క్ శనివారం హైదరాబాద్లోని నాంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి ఎస్ కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభమవుతాయనీ, మార్చి 18 వరకు జరుగుతాయని వివరించారు.




## ట్రావెల్స్ బుకింగ్స్ రద్దు

### ఆర్టీసీకి పెరిగిన గిరాకీ..

ప్రజా గొంతుక డెస్క్ వీకెండ్ కావడంతో ప్రైవేట్ ట్రావెల్స్‌లో భారీగా బుకింగ్స్ ఉంటాయి.. వీకెండ్ కోసం ముందే బుక్ చేసుకునేవాళ్లు కూడా ఉంటారు.. అయితే, నిబంధనలు ఉల్లంఘిస్తున్న బస్సులపై ఆర్టీఏ చర్యలు ప్రారంభించింది.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు బెంగళూరులోనూ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల తనిఖీలు, సీజ్‌లు కొనసాగుతున్నాయి.. తెలంగాణలో వారం రోజుల ఆర్టీఏ స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగనున్నాయి.. ఈ నేపథ్యంలో.. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు బుకింగ్స్ రద్దు చేస్తున్నాయి.. ప్రయాణికులకు డబ్బులను రీఫండ్ చేస్తున్నాయి.. దీంతో, ఆర్టీసీ బస్సులకు ఒక్కసారిగా గిరాకీ పెరిగినట్టు అధికారులు చెబుతున్నారు.

## పరిహారం అంతా పచ్చి అబద్ధం



ప్రజా గొంతుక డెస్క్ పంట పండినా, మునిగినా, ఎండినా కష్టమే అన్నట్లుంది రాష్ట్ర రైతాంగం తీరు. చంద్రబాబుకి మాత్రం ఐటీపై ఉన్న రైతులపై లేదు. అన్నదాతకు భరోసా అంతా బూటకమే. పరిహారం అంతా పచ్చి అబద్ధమే. రైతన్నకు నష్టపరిహారం తక్షణ ప్రకటన చేయాలి." అని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.



## సినీ జర్నలిస్టులకు చిరంజీవి భరోసా

ప్రజా గొంతుక డెస్క్ ముఖ్యంగా ఫిల్మ్ జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఏదైనా ప్రమాదం జరిగితే ఆదుకోవడానికి యాక్సిడెంటల్ పాలసీ ఉందని వివరించారు.




## ఆటవిక పాలన కావాలా, అభివృద్ధి పాలన కావాలా..

ప్రజా గొంతుక డెస్క్ ప్రతిపక్ష మహాఘట్బంధన్‌కు ఓటువేస్తే ఆటవిక పాలనను కొనితెచ్చుకున్నట్లేనని ఓటర్లను షా హెచ్చరించారు. బీహార్‌లో ఎన్‌డిఎ సర్కారు అభివృద్ధి పథంలో నడిపించిందని, మళ్లీ అధికార కూటమినే గెలిపించాలని ఆయన కోరారు.

## త్వరలో 14వేల ఉద్యోగాలు




ప్రజా గొంతుక డెస్క్ త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ల హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం26అక్టోబర్2025

# శ్రీ సాయి రెస్టారెంట్ దాబా గ్రాండ్ ఓపెనింగ్



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:25 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం సాగర్ రోడ్ చౌరస్తా లో శ్రీ సాయి రెస్టారెంట్ %a%దాబా 24.10.2025 ఓపెనింగ్ కార్యక్రమానికి ప్రో" మేకల పవన్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాగార్జునసాగర్ సీఐ శీను నాయక్ గారు, పెద్దవూర ఎస్సై ప్రసాద్ గారు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి , నరేందర్ రెడ్డి, వెంకటయ్య,మేకల అనిల్, రవీందర్ రెడ్డి , బైకాని రమేష్,రమేష్, కోటి రెడ్డి, మేకల అఖిల్, మేకల ప్రశాంత్, కున్ రెడ్డి వంశి రెడ్డి, చిమట శివ, కొట్టే ప్రశాంత్, లావుడియా చందు, శ్రీను, ముత్యాలు,తదితరులు పాల్గొన్నారు



# అనారోగ్యంతో భాదపడున్నా పేద కుటుంబాలకి చిరు సహాయం అందిస్తున్న అమీర్ అలి ఫౌండేషన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా :అక్టోబర్:25 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా, మిర్యాలగూడ, చుట్టుపక్కల గ్రామాల్లో అనారోగ్యంతో భాదపడుతున్న పేద కుటుంబాలకి బియ్యం నిత్యవసరాల సరుకులు కూరగాయలు అందించి మానవత్వం చాటుతున్న అమీర్ అలి ఫౌండేషన్ గత కొంతకాలం క్రితం హజారిగూడేం నివాసి హైమద్ రైస్ మిల్ లో హమాలీ గా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే క్రమంలో హటత్తుగా బి పి ఎక్కువ కావడంతో పక్షవాతం కి గురై మంచానికే పరిమితం కావడం దురదృష్టకరం ఈ కుటుంబంలో ముగ్గురు ఆడపిల్లలు ఉండటం వారు ఆర్దీక పరిస్థితితో ఇబ్బందుల్లో ఉన్నారు దాతలు మానవత్వం తో స్పందించి ఈ కుటుంబానికి అండగా నిలవాలని కోరుకుంటున్నాను అని అమీర్ అలి అన్నారు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు సహాయంగా బియ్యం నిత్యవసర సరుకులు కూరగాయలు అందిచటం జరిగింది మన చుట్టూ పక్కల ఎవరైన ఆనారోగ్యంతో భాదపడుతూ ఆర్దీక ఇబ్బంది ఉన్న కుటుంబాలకి మన చేతనైన సహాయం అందించి వారికి అండగా ఉండాలని జహీర్,అన్నారు ఈ కార్యక్రమంలో ఖాజ మైనుద్దిన్ ,డాక్టర్ యూసుఫ్, జాని మతిన్, పాల్గొన్నారు



# ఉద్యోగ కలల కోసం బెల్లంపల్లిలో నేడు.మెగా జాబ్ మేళా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏఎంసీ మైదానంలో 26 ఆదివారం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలోని మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతకు బంగారు అవకాశం అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పేర్కొన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగం కోసం నగరాలు తిరిగే అవసరం లేదు. బెల్లంపల్లిలోనే వేల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తున్నాయి. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు.ఈ మేళా తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ యువత ఉపాధి కోసం చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా నిర్వహించబడుతోందని తెలిపారు. సుమారు 75 కంపెనీలు పాల్గొంటున్నాయి. ఐటీ, మెడికల్, మైనింగ్, మార్కెటింగ్, ఎడ్యుకేషన్, సర్వీస్ రంగాల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే సుమారు 9 వేల మంది నిరుద్యోగ యువకులు, యువతులు నమోదు చేసుకున్నారు" అని వివరించారు.సబ్ కలెక్టర్ మనోజ్ ఐఏఎస్ మాట్లాడుతూ "ప్రతి అభ్యర్థి తన బయోడేటా, విద్యార్హత సర్టిఫికేట్లు, అవసరమైన పత్రాలతో హాజరుకావాలి. నియామక సంస్థలు మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తాయి" అని తెలిపారు.సింగరేణి జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ "సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ జాబ్ మేళా నిర్వహిస్తోంది. స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు.మేళా విజయవంతం కావడానికి స్థానిక అధికారులు, వాలంటీర్లు, కళాశాల ప్రిన్సిపాళ్లు, ఉద్యోగ విభాగ సిబ్బంది పర్యవేక్షణలో ఏర్పాట్లు జాగ్రత్తగా కొనసాగుతున్నాయని తెలిపారు. స్థలం: బెల్లంపల్లి ఏఎంసీ గ్రౌండ్ సమయం: ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 75 కంపెనీలు పాల్గొంటారని పేర్కొన్నారు

# కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్



మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మండిపాటు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌పై కాంగ్రెస్ నాయకులు చేసిన అసభ్య వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, "గాదరి కిషోర్ వంటి ప్రజానాయకుడిపై ఎవరికీ ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకోవడానికి హక్కు లేదు" అని హెచ్చరించారు.గాదరి కిషోర్ తుంగతుర్తి నియోజకవర్గాన్ని దశాబ్దం పాటు అభివృద్ధి పథంలో నడిపించి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని నాగు నాయక్ తెలిపారు. అటువంటి నాయకుడిపై కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం, బూతు పదజాలం ఉపయోగించడం తీవ్రంగా నిందార్హమన్నారు. "ఇలా మాటల తూటాలు పేల్చడం ప్రజల మద్దతు సంపాదించడానికి మార్గం కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు.తమ ఊళ్లలో వార్డు మెంబర్ స్థాయి ఎన్నికలో కూడా గెలవలేని వ్యక్తులు గాదరి కిషోర్‌పై విమర్శలు చేయడం తగదని నాగు నాయక్ తీవ్రంగా విమర్శించారు. "పార్టీ పతాకం కింద ఉన్నానని, సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వాలని అనుకుంటూ ఎవరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే అది అహంకారానికి నిదర్శనం మాత్రమే అవుతుంది" అని చెప్పారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గతంలో బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, "ఆ సమయంలో గాదరి కిషోర్ మీడియా సమావేశం ద్వారా ఆయన పద్ధతిలోనే స్పందించారు. అది కూడా కేవలం రాజకీయ ప్రతిస్పందనే తప్ప అసభ్యత కాదు" అని నాగు నాయక్ వివరించారు. అలాగే, "చామల కిరణ్ కుమార్ రెడ్డి గతంలో జడ్పీటీసీగా స్వతంత్ర అభ్యర్థిగా వంకాయ గుర్తుతో పోటీ చేసి వంద ఓట్లు మాత్రమే పొందారు. ఇది నిజం కాదా?" అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ నాయకుల రాజకీయ బలహీనతను ఎత్తిచూపారు. కాంగ్రెస్ అధిష్టానం దృష్టిలో పడటానికి, సోషల్ మీడియాలో గుర్తింపు పొందటానికి కొంతమంది నాయకులు గాదరి కిషోర్‌ను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా తప్పు అని ఆయన వ్యాఖ్యానించారు. "గాదరి కిషోర్‌ను విమర్శిస్తే పదవులు వస్తాయని భ్రమలో ఉన్న వారందరికీ ఇది హెచ్చరికగా తీసుకోవాలి" అని అన్నారు.తస్మా జాగ్రత్త అని హెచ్చరిక"బీఆర్ఎస్ కార్యకర్తలు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు. ఎవరి బెదిరింపులకు భయపడరు. కాంగ్రెస్ నాయకుల దాడులకు ప్రతి దాడులు, చర్యలకు ప్రతి చర్యలు తప్పవు. తస్మా జాగ్రత్త!" అని నాగు నాయక్ ఘాటుగా హెచ్చరించారు. సోషల్ మీడియాలో గాదరి కిషోర్‌పై బూతు పదజాలంతో దుర్భాషలాడిన వారు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. "రాజకీయాలంటే ప్రజాసేవ. పరస్పర గౌరవం పాటించకపోతే ప్రజల తీర్పు తప్పదు" అని నాగు నాయక్ హెచ్చరిక స్వరంలో అన్నారు.



# సీఐటీయూ రాష్ట్ర మహాసభలకు విరాళాలు ఇవ్వండి.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ . శివంపేట మండలంలోని శభాష్ పల్లి గ్రామంలో ఇంటింటికి సీఐటీయూ.కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు జయప్రదం చేయడం కోసం కార్మికులు, ప్రజలు విరాళాలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్ పిలుపునిచ్చారు. మెదక్ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 7,8,9 మహాసభలు నిర్వహిస్తున్నామని, మహాసభలా నిర్వహణ కోసం శనివారం శివంపేట మండలం, శభాష్ పల్లి గ్రామంలో ఇంటింటికి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సీఐటీయూ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు మెదక్ జిల్లాలో తొలి సారిగా నిర్వహిస్తున్నామని తెలిపారు.జిల్లాలో సంఘటిత, అసంగటిత రంగ కార్మికుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. స్కీమ్ వర్కర్లతో ప్రభుత్వాలు వెట్టిచకిరి చేయిస్తున్నాయని అన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికుల శ్రమను యాజమాన్యలు దోచుకుంటున్నాయని అన్నారు.ఆటో, హామాలి, భవన నిర్మాణ కార్మికులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు.ఈ మహాసభలలో కార్మికుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, ప్రజలు విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తూప్రాన్ డివిజన్ కార్యదర్శి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 42% రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని నిరసన దీక్ష



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల పట్టణంలో శనివారం గాంధీ పార్క్ లో స్థానిక సంస్థల 42% రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి ప్రధానిని బిసిని చేసినం అని గొప్పగా చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ బీసీ ఆకాంక్షలు బీసీల ప్రజాసామికవాటకై ఉద్యమ ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పెడచెవిన పెట్టడం బాధాకరం.ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103 ను ఐదు రోజుల్లో రాజ్యాంగ సవరణ చేసి 10% రిజర్వేషన్ కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీల పక్షపాతాన్ని చెప్పుకుంటున్న ప్రభుత్వం బీసీల న్యాయమైన వాటికై రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి బీసీల పక్షాన నిలబడాలని కోరుకుంటున్నాం లేని పక్షంలో బిజెపి ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందు ఎండగట్టి బీసీ సమాజం ముందు బిజెపిని దోషుగా నిలబడతామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్ణ శ్రీధర్,రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య, శాకాపురి భీమ్సేన్,పంపరి వేణుగోపాల్,గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నేనెలా నరసయ్య, పద్మశాలి జిల్లా అధ్యక్షుడు చెలగాని సుదర్శన్,శెట్టిపల్లి గట్టయ్య, కీర్తి బిక్షపతి, ధర్మాజీ మల్లేష్ ,సందనవేని మల్లేష్,చెలిమెల అంజయ్య, గక్కుల సంతోష్,గుమ్ముల లింగయ్య, గాండ్ల రాజకుమార్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి కి ప్రత్యేక పూజలు.

కార్తీక మాసం సందర్భంగా, పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 25 : మెదక్ జిల్లా. శివంపేట మండలం, సికింద్లపూర్ గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా శనివారం రోజున స్వామి వారికి పంచామృతాలతో,అభిషేకాలు అష్టోత్తర నామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, రంగురంగుల పూలతో స్వామివారికి నూతన పట్టు వస్త్రాలతో అలంకరణ చేసిన చేసిన ఆలయ పూజారులు, స్వామివారి దర్శనానికై భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న

## బాధితులను పరామర్శించిన ప్రముఖులు.





శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 25 : మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న రెండు కుటుంబాలు బండారి ఎల్లయ్య,పిల్లి మారుతి గారిని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి గారు. కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి రెండు కుటుంబాలను పరామర్శించడం జరిగింది. మీకు మాతోని ఎలాంటి సహాయ సహకారాలు ఉన్న మేము అందుబాటులో ఉండి మీ ఆరోగ్యానికి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు,కాంగ్రెస్ నాయకులు బండారి కిష్టయ్య,బండారి ముత్యాలు,బండారి నాగేష్,గుల్లయ్య గారి రాములు,బోను లింగం, పిల్లి వెంకటయ్య,విద్యా కమిటీ మాజీ చైర్మన్ కిల్లి మధు, బండారి సాయి కిరణ్, పిల్లి నరేష్ తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



# పత్తి రైతులను ఆదుకోవాలి

. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర డిమాండ్... ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు జిల్లాలో నెల రోజుల నుండి విస్తారంగా కురుస్తున్న వర్షాలకు రైతుల యొక్క పత్తి మొత్తం దెబ్బతినిపోయిందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కిన్నెపల్లి వెంకటేశ్వర రావు శనివారం డిమాండ్ చేశారు.వైరాలో విక్రమ్ భవనంలో ఎలదండి బాబు అధ్యక్షతన పార్టీ డివిజన కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇప్పటికే మిర్చి, వరికి గిట్టుబాటు ధరలు లేక రైతాంగం కుదేలైనా గాని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండి రైతాంగాన్ని ఆదుకోవడం లేదని ఈ సమయములో పత్తి అకాల వర్షాలు వల్ల దెబ్బ తినటం వలన రైతాంగా తీవ్రంగా నష్టపోయిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవాలని న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లని సుప్రీంకోర్టు చట్టం చేసి ఆమోదించాలని, తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్మికులకు నెలకు గ్రేడ్ వన్ 28000 వేలు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన అన్ని రకాల ధరలను తగ్గించి ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సివైపుల్లయ్య, ఆవుల అశోక్ డివిజన్ కార్యదర్శి కే అర్జున్ రావు ఎలదండి బాబు తడకమల్ల సీతారాములు పాశం అప్పారావు మేడికొండలరావు మోదుగులాలమ్మ కె దరగయ్య, ఎస్ కే జానీ బండారి భద్రయ్య,నూణావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఇట్లు,కె అర్జున్ రావు, కార్యదర్శి, సిపిఐ ఎంఎల్ మాస్ కమిటీ, వైరా డివిజన్ కమిటీ

## పేదింటి ఇంటి కళ నెరవేర్చిన ప్రముఖ వ్యాపారవేత్త

# తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి....



కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామానికి చెందిన కమ్మరి లక్ష్మి , కమ్మరి రాజేశ్వరి వికలాంగురాలైన వారికి అండగా ప్రముఖ వ్యాపార వేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి తన సొంత డబ్బులతో గృహాన్ని నిర్మించి వారి చేతుల మీదుగా శనివారం రోజున ఓపెనింగ్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. వారికి ఆసరాగా నిలబడి పేదింటి ఇంటి నిర్మాణం చేపట్టి కట్టించి వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసినందుకు గ్రామస్తులు కుటుంబ సభ్యులు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు పి ఏ సి ఎస్ వ్యవసాయ కమిటీ చైర్మన్ పన్యాల నాగరాజు రెడ్డి ఇంటికి వెళ్లి తమ కుమారుడు వివాహానికి అందరూ హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ పన్యల నాగరాజు రెడ్డి, తాటిపల్లి శ్రీకాంత్,అబ్రబోయిన స్వామి, సీతారాం మధు, ఇంద్రసేనారెడ్డి రవీందర్ రెడ్డి, గాజులపల్లి శేఖర్ బాపురెడ్డి రాజు సంజీవరెడ్డి పిన్నం నాగేంద్ర వర్మ,పున్న లక్ష్మణ్, సిద్ధారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాపురంలో అంగరంగ వైభవంగా నాగుల చవితి వేడుకలు

వెంకటాపురం అక్టోబర్ (25) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల%శీ% మరియు వాజేడు మండలం లో నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో మహిళలు పుట్టకలుగుల్లో పాలు పోసి నాగ దేవతను ఆరాధించారు. పుట్టలపై పసుపు, కుంకుమ, పుష్పాలతో అలంకరించి మరియు ముగ్గులు వేసి ఆ నాగుల పుట్టను భక్తిశ్రద్ధలతో పూజించారు. ఉదయం వేకువ జామునుండే గ్రామాల వాసులు, భక్తులు తండోప తండాలుగా చేరి నాగులమ్మ పుట్టల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటాపురం మండల కేంద్రంలోని సిల్క్ ఆఫీస్ సమీపం, శివాలయం వద్ద, అలాగే గ్రామాల్లోని నాగులమ్మ పుట్టల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో చేరి పూజలు చేశారు. ప్రసాదంగా పాలు, కోడిగుడ్లు సమర్పించి, భక్తి భావంతో నాగుల చవితి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాలకు భారీ డిమాండ్ ఏర్పడగా, దూర ప్రాంతాల నుంచి వ్యాపారులు పాలను తెచ్చి విక్రయించారు. కార్తీక మాసంలో నాగదేవతకు పూజలు చేస్తే పుణ్యఫలం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తున్నారు.

# అథ్లెటిక్స్ గోల్డ్ మెడల్ విజేతలను

## సన్మానించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన కామారెడ్డి జిల్లా క్రీడాకారులను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ం"కామారెడ్డి జిల్లాకు మీరు తెచ్చిన గౌరవం ప్రశంసనీయమైనది. ఇదే ఉత్సాహం, కృషి, పట్టుదలతో ముందుకు సాగి, జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా విజేతలుగా నిలవాలి" అని ఆకాంక్షించారు.అలాగే క్రీడా రంగంలో జిల్లాకు మరిన్ని విజయాలు సాధించేలా తగిన సదుపాయాలు కల్పించడానికి జిల్లా యువజన, క్రీడాశాఖ తరఫున ఎంత గానో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి రంగ వేంకటేశ్వర గౌడ్, అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, సెక్రటరి అనిల్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఐ డి ఓ సి ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సంబంధించి స్థలాన్ని పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాలలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు.తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం రూ. 5.80 కోట్లు నిధులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్ అండ్ బి. ఈ ఈ. మోహన్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, పలు సూచనలు, సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎ ఈ ఈ సిబ్బంది , సంబంధిత శాఖాధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా దగదర్తి శివాలయం

## నుంచి విజయ్ కు జన్మ దిన శుభాకాంక్షలు




నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:25 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి గ్రామ వాస్తవ్యులు పాతనబోయిన సౌభాగ్యం కుమారుడు విజయ్ కుమార్ కి నెల్లూరు జిల్లా దగదర్తి శివాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,శివాలయం నుంచి పాతన బోయిన విజయ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

ఇట్లు నెల్లూరు జిల్లా శివాలయం- దగదర్తి 9866541449



# ఆర్థికసహాయం అందజేసిన చిట్టేడి జనార్ధన్ రెడ్డి

వలిగొండ అక్టోబర్ 25 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన కల్లెం యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టేడి జనార్దన్ రెడ్డి శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో బండారు నరసింహారెడ్డి పోలేపాక చెమ్మయ్యబైకాని ముత్యాలు బండి రవికుమార్ ఆవుల స్వామి నిమ్మల రవికుమార్ రాజు ఎర్రగుట్ట కొప్పుల దాసు పండాల కుమార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఐకెపి ఇందిరా కాంతి పథం సెంటర్ ను ప్రారంభించిన

# ...ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:25 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు మండలకేంద్రంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఐకెపి( ఇందిరా కాంతి పథం) సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం మరియు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులు,రైతులు,గ్రామ ప్రజలు,మండల యూత్ నాయకులు,వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులు మరియు మండల నాయకులతో కలిసి పాటు కలిసి పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అంజన్న సన్నిధిలో భక్తుల సందడి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 25 :మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్న గొట్టుముక్కల గ్రామ సమీపంలోని గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక శనివారము పురస్కరించుకొని దేవస్థానమునకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు, చందనములు పెట్టించి సత్యనారాయణ స్వామి వ్రతములు చేసుకున్నారు.ఈ సందర్భంగా కార్తీకమాసము గురించి ప్రభాకర్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు నాగిరెడ్డిగూడెం వాస్తవ్యులు అన్నప్రసాదమునకు 10క్వింటాళ్ల బియ్యము, 50 కేజీల పప్పులు కిరాణా సామాగ్రి, కూరగాయలు సమర్పించినారు.కార్తీక మాసములో నిత్యాన్నప్రసాదమునకు శ్రీ రాజు యాదవ్, రవీందర్, ఒగ్గు శంకర్ సహకరించి నిత్యాన్న ప్రసాదమును ఒకోక్కరు 15,500 వేల చొప్పున చెల్లించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, ఆలయ పూజారులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా యువజన క్రీడల అధికారిగా గంగాల రమేష్.




సన్మానించిన శివంపేట మండల విద్యాధికారి బుచ్చా నాయక్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 25:మెదక్ జిల్లా యువజన క్రీడల అధికారిగా నియమితులైన గంగాల రమేష్ ను శివంపేట మండల విద్యాధికారి బుచ్చానాయక్ నేడు నేడు ఘనంగా సన్మానించారు శివంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంగాల రమేష్ ను శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చా నాయక్ మాట్లాడుతూ శివంపేట మండలం గూడూరు గ్రామానికి చెందిన గంగాల రమేష్ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఈ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి విశేషమైన కృషి చేయడం జరిగిందని తెలిపారు ఈ ప్రాంతం నుండి క్రీడలలో జాతీయస్థాయి క్రీడాకారులను తయారుచేసిన ఘనత వారి కుందని తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో శివంపేట,పిల్లుట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, శ్రీనివాస్ రెడ్డి ఎస్ జి టి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, పిఆర్టియు మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్సాగౌడ్, యాదవ రెడ్డి, మండల కార్యదర్శి బాబా, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, సురేష్, చంద్రమోహన్, మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.



ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ,ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 25: మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని కొంతన్ పల్లి, ఉసిరిక పల్లి, రత్నాపూర్, సీతారాం తండా, అల్లిపూర్ మరియు పిల్లుట్ల, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మరియు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఈఓ మధు యాదవ్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మామిడిఫ్యాక్స్ నవీన్ గుప్తా, ఫ్యాక్స్ ఏఈఓ డైరెక్టర్ అంజిరెడ్డి, పెంట గౌడ్, ఏఈఓ వందన, నాయకులు, పెద్ద ఎత్తున రైతులు వివిధ గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు మరియు సీవీర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం26అక్టోబర్2025

# జిల్లా ప్రణాళిక అధికారి మరియు జిల్లా పౌర సంబంధాల అధికారి గార్లను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ బృందం



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చి కామారెడ్డి జిల్లా ప్రణాళిక అధికారిగా మరియు జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టినటువంటి గౌరవ శ్రీ. జి రఘునందన్ మరియు శ్రీమతి తిరుమల గార్లను ఈరోజు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారి అధ్యక్షతన వారి యొక్క బృందం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రీ నరాల వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల మరియు విధుల నిర్వహణలో టీఎన్జీవోస్ కామారెడ్డి శాఖ నిబద్ధతతో పని చేయడంతో పాటుగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తుందని.. ఉద్యోగుల విధి నిర్వహణతో పాటుగా సామాజిక బాధ్యత కలిగిన సంఘంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని గౌరవ జిల్లా ప్రణాళిక అధికారి మరియు జిల్లా పౌర సంబంధాల అధికారి గార్లకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రణాళిక అధికారి మరియు జిల్లా పౌర సంబంధాల అధికారి గార్లు మాట్లాడుతూ విధి నిర్వహణలో చిత్తశుద్ధితోపాటు ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం చేస్తున్న టీఎన్జీవోస్ సంఘం ను అభినందనలు తెలుపుతూ అందరం కలిసి పనిచేసి జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలు నిలపడంలో కృషి చేద్దాం అని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో..టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి..జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు.కోశాధికారి ఎమ్. దేవరాజు.. కేంద్ర సంఘ బాధ్యులు కె. శివకుమార్..జిల్లాఉపాధ్యక్షులు లక్ష్మణ్, రాజ్యలక్ష్మి, ఎమ్ సి పోచయ్య మరియు రాజేశ్వర్,సంయుక్త కార్యదర్శి రాజమణి..ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ సంతోష్ కుమార్.%జుజ% మెంబర్లు సాయినాథ్, దత్తాద్రి మరియు లక్ష్మణ్.అర్బన్ అధ్యక్షులు కె శ్రీనివాస్ రెడ్డి, అర్బన్ సంయుక్త కార్యదర్శి లక్ష్మి నర్సవ్వ, అర్బన్ %జుజ% మెంబర్ సురేఖ మరియు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



# సిపిఐ వందేళ్ల ఉత్సవాలు

జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ప్రచారం కార్యక్రమాలు ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 25 / కొత్తగూడెం : దేశ స్వతంత్ర పోరాటం నుంచి పురుడుపోసుకొని ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని నవభారత నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించిన భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందంబంగా జరుగుతున్న శత వసంతోత్సవాకు అన్నివర్గాల ప్రజలు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరగనున్న జాతీయ స్థాయి ఉత్సావాలను జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని శనివారం అయన ప్రారంభించారు. పట్టణంలోని రామవరం ఏరియా ప్రచార కార్యక్రమం, నిధివసూళ్ల కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వందేళ్ల ఉత్సావాలు ఖమ్మం నగరం వేదికవుతోందని, 40దేశాలకు చెందిన ప్రతినిధులు, వివిధ రాష్ట్రాలకు చెందిన కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులు ఈ ఉత్సావాల బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా నుంచి లక్ష మందిని తరలించేందుకు లక్షయంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్నికేంద్రాల్లో ప్రచార కార్యక్రమాలు, నిదివసోళ్లను కార్యక్రమం ప్రారంభమయ్యని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా జరిగే కార్యక్రమం విజయాంతంకోసం అన్నివర్గాల ప్రజలు తోడ్పాటునందించాలని అయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ, నాయకులు గోపికృష్ణ, డబ్బెట్టి గురుమూర్తి, పాటి మోహన్, గుత్తుల శ్రీనివాస్, గుగులోత్ నగేష్, తూముల శ్రీనివాస్, ఖయూమ్,జలీల్, కృష్ణ, బాలాజీ, కోరిమి సురేష్ దితరులు పాల్గొన్నారు



# కార్మిక సమస్యలపై డీజీఎంకు గుర్తింపు సంఘం వినతి

ఏరియా వర్క్ షాప్‌లో ఎన్-1 విధానం రద్దుకు డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 25 / కొత్తగూడెం : ఏరియా వర్క్ షాప్‌లో నెలకొన్న పలు కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు శనివారం వర్క్ షాప్ డీజీఎం క్రిస్టోఫర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా, కార్మిక సంఘం నాయకులు డీజీఎంతో ప్రధానంగా ఎన్-1 విధానం రద్దు గురించి చర్చించారు. వర్క్ షాప్‌లో అమలులో ఉన్న ఎన్-1 విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే కార్మికులకు ప్లే డేలు మరియు పీహెచ్‌డీలు మంజూరు చేయాలని కోరారు. వర్క్ షాప్‌లోని వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అలాగే అన్ని విభాగాలలో మ్యాన్‌పవర్‌ను పెంచాలని డీజీఎం దృష్టికి తీసుకువచ్చారు. కార్మికుల పని భారాన్ని తగ్గించడానికి త్వరగా ఫోర్క్ లిఫ్టర్ మరియు ఈఓటీ యంత్రాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సౌకర్యార్థం వర్క్ షాప్ ఆవరణలో తక్షణమే క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. మ్యాన్‌పవర్ తక్కువగా ఉండటం వలన డిప్యుటేషన్‌పై పని చేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయాలని కూడా నాయకులు కోరారు. ఆర్ ఓ ప్లాంట్ మరమత్తులు చేసి శుద్ధ జలం అందిస్తున్నందుకు యాజమాన్యానికి యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్మిక నాయకులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన డీజీఎం క్రిస్టోఫర్, కార్మికుల సంక్షేమానికి సంస్థ కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. సమస్యలను పరిశీలించి, త్వరలోనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, ఆఫీస్ బేరర్ గుమ్మడి వీరయ్య, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, సేఫ్టీ కమిటీ సభ్యులు కరుణాకర్, గుమ్మడి మురళి మరియు సీనియర్ నాయకులు మండల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి ఇండ్లు కోల్పోయిన కుటుంబాలు.





పరామర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, బండారి గంగాధర్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 25:మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో ఈ సంవత్సరం భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన కుటుంబాలు కమ్మరి భాస్కర్,కమ్మరి రాజయ్య, కమ్మరి సురేష్,కుటుంబాలను పరమశించినా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి. ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసినటువంటి ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది. మీ కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది. ఇండ్లు లేనివారు ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి రెండో విడత ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో ఉన్న వారికి అందే లాగా నా సహాయ సహకారాలు నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారి కిష్టయ్య, బండారి నాగేష్, పిల్లి అంజయ్య, గుల్లయ్య గారి రాములు,బోను లింగం, పిల్లి వెంకటయ్య,కుమ్మరి నాగరాజు, బండారి సాయి కిరణ్,కమ్మరి మధుసూదన్,పిల్లి మణికంఠ తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## ప్రారంభించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.



ప్రజాగొంతుక//హత్నూర//అక్టోబర్25//ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి. హత్నూర మండలం లోని కాసాల, పన్యాల,గోవింద రాజుపల్లి, కొన్యాల, హత్నూర తదితర గ్రామాలలో శనివారం ఐ కే పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐ కే పి కేంద్రాలలో,లేదా,పి ఏ సి ఎస్ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోగాని ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. అదేవిధంగా ధాన్యం తూకం వేసిన 24 గంటలలో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగ రైతులకు అవసరమైన ధాన్యం అరబెట్టుకోవడానికి కావాల్సిన టాపర్లు,గోనె సంచులు, సుథిలి తదితర మౌలికమైన వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ గత ఏడాది కి సంబంధించిన బోనస్ డబ్బులు కూడా ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ఎవరికి రాలేదన్నారు. కావున గత ఏడాదివి,ఇప్పటికీ కలిపి రైతుల అకౌంట్లో జమచేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హత్నూర తహసీల్దార్ పర్వీన్ షేక్,మాజీ లేబర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, హత్నూర %ూాజూ% చైర్మెన్ దుర్గా రెడ్డి,మాజీ హత్నూర ఎంపీ పి వావిలాల నర్సింలు,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంబటి అర్జున్,శేఖర్ గౌడ్,పండుగ రవికుమార్,చందా పూర్ గ్రామ మాజీ సర్పంచి కృష్ణ,అమ్రాది జగదీష్,దౌల్తాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అజ్మత్ అలీ,ఐ కే పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# ఎక్సెల్ టూ వీలర్నూతనవాహనము దివ్యాంగుడితో ప్రారంభం

- జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 ( ప్రజా గొంతుక)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామానికి చెందిన బంట్రోతు రామకృష్ణ కుమారుడు బంట్రో తు ప్రసాద్ నేడు ఎక్సెల్ టూ వీలర్ నూత న వాహనమును దివ్యాంగుడు అయిన రామాంజనేయులు, వీరేష్,బంట్రోతు ప్రవీణ్ కుమార్, రామకృష్ణాలు,టీవీఎస్ షోరూంనుంచివాహనాన్నిప్రారంభించారు.

# ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి. సీఐటీయూ చంద్రశేఖర్



కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలనిసిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ కోరారుఈ సందర్భంగా మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర నాలుగవ మహాసభలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 26,27,తేదీలలో రెండు రోజుల పాటు జరగనున్నాయని తెలిపారు. క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హల్ లో జరిగే మహాసభలలో భాగంగా మొదటి రోజు బహిరంగ సభ,రెండవ రోజు ప్రతినిధుల సభ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆశాలకు 18000 ఫిక్స్ వేతనం చెల్లిస్తామని, పియఫ్, కల్పిస్తామని,ఏ ఎన్ ఏం జి. ఎన్ ఏం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు పోస్టులలో డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పిస్తామని లేదా వేయిటేజి మార్కులు నిర్ణయిస్తామని వంటి అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా,అదనంగా చేయించిన పనులకు డబ్బులు ఇవ్వకుండా,అదనపు పని భారలను మోపుతూ ఆశాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర మహాసభలకు ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులతో పాటు, సీఐటీయు రాష్ట్ర నాయకత్వం హాజరు కానుందని తెలిపారు. మహాసభలలో ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు,చేసిన పోరాటాలు,సాధించిన విజయాలు,భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుకుంటామని తెలిపారు. 26 న జరిగే బహిరంగ సభకు జిల్లాలోని ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజనర్సు ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిరా రాజశ్రీ మమత భాగ్యలక్ష్మి పల్లవి కవిత లలిత గంగమణి విజయ అనిత కృష్ణవేణి నాగమణి మంజుల స్వప్న శారద ప్రమీల మణెమ్మ సుధారాణి లావణ్యశోభ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

ప్రజాగొంతుక //నర్సాపూర్//అక్టోబర్25// మద్యం మత్తులో ఆగిఉన్న ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలైన సంఘటన నర్సాపూర్ పట్టణంలో చోటు చేసుకుంది.కౌడిపల్లి మండలం తునికి గ్రామానికి చెందిన రమేష్ అనే యువకుడు బొంతపల్లి గ్రామంలోని ఓ కంపెనీలో డ్యూటీ నిమిత్తం వెళుతూ నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సిగ్నల్ పడడంతో బైకు ఆపుకున్నాడు.అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న కారు బైకును ఢీకొట్టింది.దీంతో బైకు పై ఉన్న రమేష్ కు తీవ్ర గాయాలు కావడంతో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరించారు.ప్రమాదానికి కారణమైన కూకట్ పల్లి కి చెందిన డ్రైవర్ నరసింహ,కారు ఓనర్ ను నర్సాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

## పరమేశ్వర్ రెడ్డి కి జన్మదిన

### శుభాకాంక్షలు తెలియజేసిన అనిల్ కుమార్



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మ దినం పురస్కరించుకొని వారిని నివాసంలో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మందముల పరమేశ్వర్ రెడ్డికి శాలువ తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## మెగా జాబ్ మేళా

ఏర్పాట్లను పరిశీలించిన సింగరేణి డైరెక్టర్ నిరుద్యోగులకు గొప్ప అవకాశంప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 25/ కొత్తగూడెం : అక్టోబర్ 26, ఆదివారం సత్తుపల్లిలోని రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న 'మెగా జాబ్ మేళా' ఏర్పాట్లను సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు శనివారం (25.10.2025) స్వయంగా పరిశీలించారు.సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి మరియు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో, సత్తుపల్లి సింగరేణి సహకారంతో ఈ జాబ్ మేళా 2025 అక్టోబర్ 26 ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి ప్రారంభం కానుంది.ఈ సందర్భంగా డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు మరియు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, అధిక సంఖ్యలో హాజరై తమ జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలని సూచించారు.ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి వివిధ అర్హతలు కలిగిన 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు మరియు వాటి జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజుతో పాటు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, ఎస్ఓ టు జీఎం జి.వి. కోటిరెడ్డి, డీజీఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి. నరసింహారావు, జీవీఆర్ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్. ప్రహ్లాద్ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.







## గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా పైళ్ల గణపతి రెడ్డి

వలిగొండ అక్టోబర్ 25 ప్రజా గొంతుక ప్రతినిధి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలానికి చెందిన పైళ్ల గణపతి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా పైళ్లగణపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయిలు వేతనాలు చెల్లించాలని బడ్జెట్ కేటాయించాలనీ గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేందుకు పోరాటం నిర్వహిస్తామన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డుల కోసం మరియు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉండి పనిచేస్తానన్నారు.



## వీది కుక్కల దాడులపై పిర్యాదు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రజలపై కుక్కల దాడుల గూర్చి చర్యలు కోరుతూ వివిధ ప్రజా సంఘల నాయకులు పురపాలక సంఘం అధికారులు ,మరియు రాయికల్ పశు సంవర్ధక శాఖ అధికారులకు పిర్యాదు చెయ్యడం జరిగింది , వీది కుక్కల పునరుత్పత్తి నివారణకు విజ్ఞప్తి జంతు జనన నియంత్రణ చట్టం 2001 ను అనుసరించి వీది కుక్కల నివారణ కు చర్యలు చేపట్టాలని వీధి కుక్కల సంఖ్య రోజు రోజుకి పెరిగిపోవడంతో పాటు ప్రజల పై కుక్కలు దాడులు చేస్తున్నాయి అనేక సార్లు వీటి దాడులలో చిన్నారులు సైతం బలవుతున్నారు తరుచుగా పలు కాలనిలో వీధి కుక్కల దాడుల ద్వార రోజు రోజు కు బాధితులు పెరుగుతున్నారు. ఇట్టి సమస్య పై అనేక సార్లు అధికారులకు విన్నపించిన స్పందన లేక పోవడం దారుణం. జంతువు వధ నిషేధం అన్నప్పుడు వాటి ద్వార ఇబ్బందులు ఎదుర్కొకుంటూ ఆసుపత్రి పాలవుతున్నా మనుషుల మానవ హక్కుల రక్షణ కు ఇవి ఆటకంగా మారాయి దీనిపై వెంటానే స్పందించి వీధికుక్కలు నివారణ కు పునరుత్పత్తి కాకుండ నివారించవలని అన్నారు ఈ కార్యక్రమంలో కుర్మ మల్లారెడ్డి, సామల సతీష్, బొద్దుల శివ కుమార్, గోనె మహేష్ ,మాచర్ల మారుతి,చందా రమేష్ ,సింగని వరుణ్ చింతకుంట సాయికుమార్ ,వీరబత్తిని శ్రీధర్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు




## రైతులకు విద్యార్థులకు న్యాయ

### అవగాహన డ్రగ్స్ నిర్మూలనపై సదస్సులు

జిల్లా జడ్జి చంద్ర ప్రసన్న ప్రజా గొంతుక వర్ధన్నపేట వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్ర్యాలలోని రైతు వేదికలో జిల్లా జడ్జి చంద్ర ప్రసన్న ఆధ్వర్యంలో రైతులకు న్యాయ వ్యవస్థ, కౌలు రైతు చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రైతులకు భూకాయిదాలు కౌలు ఒప్పందాలు రైతుల హక్కులు చట్టపరమైన రక్షణలపై వివరించారు వ్యవసాయ రంగం అభివృద్ధికి చట్టపరమైన అవగాహన కీలకమని ఆయన తెలిపారు వర్ధన్నపేట లో మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం 'డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సు' ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు ప్రధానంగా డ్రగ్స్ వాడకం వల్ల జీవితాలు ఎలా చెడిపోతాయో వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల భూసమస్యల పరిష్కారానికి భూభారతే మార్గం



కలెక్టర్ సత్య శారద ప్రజా గొంతుక వర్ధన్నపేట 2025ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా భూసంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె డి.ఆర్.ఓ విజయలక్ష్మితో కలిసి వర్ధన్నపేట తహసిల్ కార్యాలయాన్ని సందర్శించి కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తహసిల్దార్, రెవెన్యూ సిబ్బందితో భూభారతి మాడ్యుల్స్‌లో దరఖాస్తుల పరిష్కార స్థితిని పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోపే పూర్తిచేయాలని సూచిస్తూ తిరస్కరించిన దరఖాస్తులకు స్పష్టమైన కారణాలు నమోదు చేయాలని చెప్పారు రైతుల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించుకోవడంలో అధికారులు చొరవ చూపాలి అని ఆమె అన్నారు.సాదా బైనామా పీఓటీ వంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ పూర్తి చేయాలని సూచించారు రోజువారీగా అర్జీల పరిశీలనను పర్యవేక్షిస్తూ జాప్యం లేకుండా పరిష్కారం చేసేందుకు అధికారులు కృషి చేయాలని ఆమె ఆదేశించారు.మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా సకాలంలో ప్రజలకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు ప్రజలకు సరఫరా అవుతున్న బియ్యం, నిత్యావసర సామగ్రి నాణ్యతను ఎం ఎల్ యస్ పాయింట్ల ద్వారా అకస్మికంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని పౌర సరఫరా అధికారులకు సూచించారు. సాగర్ సమీక్ష సమావేశంలో తహసిల్దార్ విజయ్ సాగర్ నాయబ్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు చేత కాలేజీ గ్రౌండ్ లో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ బి జైదాస్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొని ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని బి ఎన్ ఎస్ ఎస్ బి తౌరియా ఆర్ లత ఎస్ కె షహీన్ బేగం పి కమల యూ కృష్ణ జి కృష్ణ వి శుభా రాణి వి భాగ్యలక్ష్మిఎస్ కె జరీనా బేగం ఆర్ సి ఎహె సాంబయ్య,బి సుధారాణి కె గురవయ్య, టీ నాగరాజు టీ దేవదాస్ ఎం లాలయ్య కె కొండలరావు పాల్గొని యున్నారు.

## జనంబాటలో జాగృతి జిల్లా నేతలు



నిజామాబాదు జిల్లాలో జాగృతి కార్యక్రమం ప్రారంభం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 25:)జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ...సామాజిక తెలంగాణ,సమాన న్యాయం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రారంభించిన జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నిజామాబాదు జిల్లాలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల శ్రీనివాస్,కార్యదర్శి అర్చన సేనపతి,రాష్ట్ర మైనారిటీ అధ్యక్షుడు ముస్తపా,రామ్ కోటి,సోషల్ మీడియా కన్వీనర్ వర్ష,జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య,విద్యార్థి విభాగం రాము యాదవ్,నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ:-ఉద్యమకారులకు ఊపిరిగా,బడుగులకు బాసటగా,ఆదివాసులకు అండగా,నిరుద్యోగులకు మద్దతుగా,సామాజిక న్యాయం లక్ష్యంగా జాగృతి జనం బాట కార్యక్రమం కొనసాగుతోంది.ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపి ప్రజల్లో అవగాహన కలిగించడం ప్రధాన ఉద్దేశ్యం.మేధావులతో చర్చలు జరిపి ప్రజలతో మమేకమయ్యే ఈ కార్యక్రమం తెలంగాణలో నూతన దిశను చూపుతుంది అని పేర్కొన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డితెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

## ఓదెలలో ఘనంగా దాసరి ప్రశాంత్ అన్న జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తనయుడు దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ,, దాసరి ప్రశాంత్ అన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,మాజీ సర్పంచ్ గుండేటి మధుయాదవ్, బినవేణి పర్శరాములు,యువ నాయకులు గడ్డం అజయ్, పిట్టల అరుణ్,గడ్డం శ్యామ్,పూసల సుమన్,గుండేటి అరవింద్,అంబాల కుమార్, సూత్రాల శ్రావణ్,చెరుకు సాగర్,గ్యారవేణి మహేష్, మెరుగు మణికంఠ,పూసల శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం 50కేజీల బియ్యం అందజేత

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండల పరిధిలోనీ నేలపట్ల గ్రామానికి చెందిన చెన్నూరీ శ్రీశైలం అనారోగ్యంతో వారం రోజుల క్రితం మరణించారు.వారి కుటుంబాన్ని పద్మశాలి కులస్తులు పరామర్శించి 18500/-రూపాయలు శ్రీశైలం కుమారుడు చెన్నూరు సత్యం కుటుంబానికి అందజేశారు. పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెం రాములు వారి వంతు సహాయంగా 50కేజీల బియ్యం ,2000/- రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తడక రామాంజనేయులు ,గుర్రం వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ ,తడక చిరంజీవి గంజి లింగేష్ , సురేష్ భాస్కర్ తడక ఆంజనేయులు శ్రీనివాస్ , శ్రీరాములు ,వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 26 అక్టోబర్ 2025

# శ్రీనివాసు పేరులో ఏముంది?





ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పేరులో ఏముంది? గులాబీ పువ్వును మరో పేరుతో పిలిచినా దాని సువాసనలు వెదజల్లకుండా ఉంటుందా? అని షేక్స్పియర్ నాటకంలోని జూలియట్ పాత్ర ప్రశ్నిస్తుంది. కానీ పేరులోనే చాలా ఉంది. ముఖ్యంగా తెలుగు నాట శ్రీనివాసు పేరుకు ఒక మహత్తు ఉంది. " శ్రీ శ్రీనివాసం శ్రిత పారిజాతం , శ్రీ వెంకటేశం మనసా స్మరామి..." అని నిత్యం భక్తజనులు కొలిచే శ్రీనివాసు నామధేయం తెలుగు నాట సుప్రసిద్ధం. అత్యంత భక్తి భావంతో ఈ పేరును ఒక్కసారైనా తలవని వ్యక్తి ఈ తెలుగు గడ్డపై లేరంటే అతిశయోక్తి కాదేమో. అలాంటి శ్రీనివాసులు వందలు, వేలు ఒక్కటై సమూహంగా చేరి ఒకచోట సమావేశం అయితే... ఆ కిక్కే వేరబ్బా!! పేద ధనిక తేడా లేకుండా, కులం వృత్తి ఏదైనా, కేవలం శ్రీనివాసు నామధేయాన్ని ధరించిన వందలది వ్యక్తులు కరీంనగర్ లో సమావేశమైతే ఆ ఉద్విగ్న భరిత క్షణాలను ఎవరు వర్ణించగలరు? నేడు కరీంనగర్ లో సమావేశం అవుతున్న శ్రీనివాసులు ధన్యజీవులు. "ఏక నామం సదాప్రియం" అంటారు. ఒకే పేరుతో ఉన్న వ్యక్తులు ఎక్కడ తారసపడినా ఆసక్తి నెలకొంటుంది. అలాంటిది వందలు వేలుగా ఒకచోట చేరితే ఆత్మీయత వెల్లి విరుస్తుంది. దానికి ఆధ్యాత్మికత, సేవాగుణం సైతం తోడైతే అది చరిత్ర సృష్టిస్తుంది. నేడు అందరు శ్రీనివాసులు ఒక్కటై కరీంనగర్ చేరి, అందులో కొందరు రక్తదాతలుగా మారి రికార్డ్ సృష్టిస్తున్నారు.ఒకే పేరు గల వ్యక్తులు ఒకచోట గుంపుగా చేరి సమావేశం కావడం అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తుంది. చాట్ జిపిటిని అడిగి సేకరించిన సమాచారాన్ని పరిశీలిస్తే ఇది ప్రపంచంలో నే అరుదుగా జరిగిన సమావేశాలు అని తెలిసింది. 30 జూలై 2017 రోజున బోస్నియా దేశంలో ఇవాన్ పేరుగల 2325 మంది ఒకచోట చేరి సమావేశం కావడం ఇప్పటివరకు ప్రపంచ రికార్డుగా నిలిచింది. రెండవ రికార్డు 1488 మందితో ఐర్లాండ్ లో ఉంది. ఎప్పటికైనా మన శ్రీనివాసులు ఈ రికార్డును తిరగ రాస్తారా? చూడాలి మరి.

పేరు విశిష్టతలు

ప్రపంచంలో మహమ్మద్ అనే పేరుతో అత్యధిక సంఖ్యాకులు (150మిలియన్లు) ఉన్నారు. చైనాలో వాంగ్ ఇంటిపేరుతో 100 మిలియన్లు, ఝాంగ్ వీ అనే పూర్తి పేరుతో 294282 మంది ఉన్నారు. ఇండియాలో 70 మిలియన్లు దేవి పేరుతో ఉన్నారు. తెలంగాణలో 442669 మందికి లక్ష్మి , 378724 మందికి మహమ్మద్ అనే పేర్లున్నాయి. తెలంగాణలో 237889 మంది శ్రీనివాసులు ఉన్నారు. వీరిని ఏకం చేస్తే ప్రభంజనమే అవుతుంది.

భవిష్యత్తు కార్యాచరణపై సమూహం విజయం సాధించాలన్నా లక్ష్యాత్మక మార్గ నిర్దేశకత్వం అత్యంత ఆవశ్యకం. శ్రీనివాసులు సైతం అందుకు మినహాయింపు కాదు. కరీంనగర్ లో చైతన్యంతో ఒక్కటైన శ్రీనివాసుల చరిత్రలో నిలవాలంటే భవిష్యత్తు కార్యాచరణ పటిష్టంగా నిర్మించుకోవాలి. ఈ చైతన్యం వృథా పోనీయరాదు.మేధో మధనంతో వినూత్న ఆలోచనలకు తెరలేపాలి. రక్తదానం, భక్తి భావం లాంటి వాటికే పరిమితం కాకుండా సామాజిక అంశాల్లోనూ క్రియాశీలంగా పాల్గొనాలి. గ్రామాల పునర్నిర్మాణాల్లో భాగస్వాములం కావాలి. ఉదాహరణకు దళితవాడల్లో పారిశుద్ధ్యం, యువతకు శిక్షణ నైపుణ్యాలు, విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, మహిళలకు ఆరోగ్యం కుటుంబ పోషణలపై అవగాహన సదస్సు, వైద్య శిబిరాలు, ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహకాలు... ఇలాంటివి ఇంకెన్నో మేధావుల ఆలోచనలతో కార్యక్రమాలు గా రూపొందించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా పారిశుద్ధ్యం మొదలుకొని ఆస్ట్రోనాట్ దాకా అనేక వృత్తి రంగాలలో శ్రీనివాసులు ఉన్నారు. వీరిలో ప్రతిభతో గుర్తింపు పొందిన కొందరైనా ఈ సమావేశంలో సత్కరించుకోవడం అవాయితీ కావాలి. ఈ సమస్త కార్యనిర్వాహణ ఒకరిద్దరు నాయకులతో సాధ్యమయ్యేది కాదు. లయన్స్ క్లబ్ లాంటి కొన్ని స్వచ్ఛంద సేవా సంఘాల నిర్మాణాలను పరిశీలించి శ్రీనివాసులు సైతం బృంద నాయకులుగా మారాలి. రాజకీయాలకు అతీతంగా శ్రీనివాసుల సేవాసమితిని విస్తరించాలి. భ్రష్ట రాజకీయాలు ఇప్పటికే దేశానికి ప్రశ్నార్థకంగా మారాయి. అయితే వాటి ఉనికి విస్మరించ రానిది. పూర్తిగా తిరస్కరించలేము. సమిష్టి బృంద నాయకత్వం అనేక సమస్యలను పరిష్కరిస్తుంది. శ్రీనివాసులు సమర్థవంతులు. దేన్నైనా ఎదుర్కొంటారు. ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు.అందుకే శ్రీనివాసు పేరు లో ఒక నేమ్ ఉంది. ఫేమ్ ఉంది.


(తెలంగాణ శ్రీనివాసుల సేవాసమితి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా) నోముల శ్రీనివాసరెడ్డిమడక , పెద్దపల్లి

# డిప్యూటీ కలెక్టర్‌గాపదోన్నతిపొందిన వాసు చంద్రకు ఘన సన్మానం



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల వెంటయ్య) వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల దళిత సంఘం నాయకుల ఆధ్వర్యంలో డిప్యూటీ కలెక్టర్గా పదోన్నతి పొందిన వికారాబాద్ జిల్లా ఆర్డిఓ వాసు చంద్రను వికారాబాద్ జిల్లా పిఎస్ హెచ్ఎంవి అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు వికారాబాద్ జిల్లా మాల మహానాడు నాయకులు కొత్తపల్లి ఎల్. శ్రీనివాస్ కలిసి వాసు చంద్రను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# డి.ఆర్.శ్రీధర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన



- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు డి.ఆర్.శ్రీధర్ అన్న గారి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధికార ప్రతి నిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూరు రవి,భవాని ప్రసాద్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూవు గు చ్చాం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియడం జరిగింది.

# ఎస్.ఐ.ఆర్ జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలి:



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (%రా×=%) ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా తయారీ ఎన్నికల వ్యవస్థకు కీలకమైన అంశమని, అందులో ఎలాంటి పొరపాట్లకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయిలో బాధ్యతాయుతంగా పని చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ %రా% లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %బీ% లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %జ% లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %ఔ% లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి %రా% జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి %జ%, క్యాటగిరి %ఔ% లలోని ఓటర్లను కేటగిరి %రా% కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్లతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని మొదట కేటగిరి %రా% ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించిన తర్వాత కేటగిరి %జ, ఔ% లను కేటగిరి %రా% కు లింక్ చేయడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాలను పకడ్బందీగా తయారు చేయడం జరుగుతుందని ప్రతీ రోజు రెండు పోలింగ్ కేంద్రాల వారిగా %దీూ ం% మొబైల్ యాప్ ద్వారా కన్వాస్ చేసి వచ్చే శనివారం లోగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డిఆర్ఓ మదన్మోహన్, ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసారథి, ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్, కామారెడ్డి తహసిల్దార్ జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జెడ్పీ చైర్మన్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల పార్టీ ఆధ్వర్యంలో శాంతి నిలయంలో ఘనంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు జన్మదిన వేడుకలు కేక్ కటింగ్ కార్యక్రమం శాంతి నిలయంలో మానసిక వికలాంగుల పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.మధిర నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు 55వ పుట్టినరోజు సందర్భంగా బోనకల్ మండల పార్టీ ఆధ్వర్యంలో శాంతి నిలయంలో ఘనంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.అనంతరం శాంతి నిలయంలో మానసిక వికలాంగుల పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## మామునూరు పోలీసుల ఆధ్వర్యంలో వాగ్దేవి

# కాలేజ్‌లో మెగా రక్తదాన శిబిరం



ప్రజా గొంతుక వరంగల్ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మామునూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బొల్లికుంటలోని వాగ్దేవి కాలేజ్ ఫార్మసీ బ్లాక్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో వాగ్దేవి కాలేజ్ విద్యార్థులు, వివిధ గ్రామాల ప్రజలు, అలాగే పోలీసు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డీసీపీ శ్రీ అంకిత్ కుమార్, ఐపీఎస్ గారు ప్రధాన అతిథిగా హాజరై రక్తదాతలను అభినందించారు. "రక్తదానం చేయడం ద్వారా అనేకమంది ప్రాణాలను రక్షించవచ్చు. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్త కొరత వల్ల ప్రాణాలు కోల్పోతుంటారు. ఇలాంటి సందర్భాల్లో మీ రక్తదానం ఎంతో ప్రాణాధారంగా ఉంటుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఏసీపీ మామునూరు శ్రీ ఎన్. వెంకటేష్ సమన్వయం చేశారు. మామునూరు, గీసుకొండ, ఏనుమాముల, అయినవోలు, సంగెమ్, పర్వతగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల ప్రజలు రక్తదానంలో పాల్గొన్నారు.ఈ శిబిరాన్ని ఎంజీఎం హాస్పిటల్, వరంగల్ వైద్యులు నిర్వహించి మొత్తం 131 యూనిట్ల రక్తం సేకరించారు.కార్యక్రమానికి సహకరించినందుకు వాగ్దేవి కాలేజ్ యాజమాన్యానికి పోలీస్ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మామునూర్ ఓ. రమేష్, సీఐ పర్వతగిరి రాజగోపాల్, సీఐ ఏనుమాముల సురేష్, సీఐ గీసుకొండ విశ్వేశ్వర్ ఎస్సైలు శ్రీనివాస్ అయినవోలు వంశీకృష్ణ సంగెం ప్రవీణ్ పర్వతగిరి కృష్ణవేణి, శ్రీకాంత్ మామునూర్ కుమార్, అనిల్ గీసుకొండ తదితరులు పాల్గొన్నారు.పోలీస్ సిబ్బంది కూడా రక్తదానం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పురపాలక సంఘాలకు నిధుల విడుదల పట్లహర్షం



చౌటుప్పల్ :( ప్రజా గొంతుక న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని పురపాలక సంఘాల్లో మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి పనుల కోసం 2780 కోట్ల రూపాయలు నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం పట్ల తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వం నిధులు విడుదల చేయడం ద్వారా మరింత పురపాలక సంఘాలు మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు గత ఏడాది టీడీఎస్ కింద విడుదల చేసిన రూ 2800 కోట్ల నిధుల పై ఫ్రీజింగ్ ఎత్తివేసి వినియోగించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.పురపాలక సంఘాల్లో చేసిన అభివృద్ధి పనులకు పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించేందుకు వీలు కల్పించాలని కూడా ఆయన కోరారు.పురపాలక సంఘాల అభివృద్ధి కోసం నిధులను విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఆగమయ్య చిత్రపటానికి

## పూలమాలవేసి నివాళులర్పించిన కేంద్రమంత్రి

అందెల ఆగమయ్యకి నివాళులు అర్పించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ మండల కేంద్రంలోని...రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తండ్రి అందెల ఆగమయ్య ఇటీవల స్వర్గస్థులయ్యారని తెలిసి కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అందెల శ్రీరాములు నివాసానికి చేరుకొని ఆగమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శ్రీరాములు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ , రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకులు తదితరులు నివాళులు అర్పించారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# పశువైద్య పశుసంవర్ధక శాఖ డాక్టర్ బి ప్రకాష్ తనిఖీ

జగిత్యాల జిల్లా అక్టోబర్ 25 ప్రజాగొంతిక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామం లో జరుగుతున్నటువంటి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి ప్రకాష్ తనిఖీ చేసారు పశువులలో వచ్చే సీసనల్ వ్యాధుల పట్ల రైతులకు అవగాహనా కల్పించారు.250 కి పైగా పశువులకి టీకాలు వేయడం జరిగింది పశువైద్యధికారి డాక్టర్ రవీందర్ సిబ్బంది వి ఎల్ వో రవీందర్, ఎల్ ఎస్ ఏ రాజశ్రీ, రవి, నిశాంత్, రమేష్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

# వెంపటి లక్ష్మీబాయి కి

## నివాళులర్పించిన ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు

ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 25)సూర్యాపేట: సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకటేశ్వరరావు మాతృమూర్తి లక్ష్మీబాయి వయోభారంతో ఇటీవల దైవ సన్నిధికి చేరిన సంగతి విధితమే. శనివారం సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కోదాడలోని వారి నివాసములో లక్ష్మీ బాయ్ చిత్రపటానికి పూలు మాలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన వారిలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కర్నాటి కిషన్, ఆర్యవైశ్య మహాసభ మాజీ కోశాధికారి బొమ్మిడి లక్ష్మీనారాయణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కొండా శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.




# నేడు ఆదివాసి బిడ్డల సామూహిక కళ్యాణ మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట ప్రాంతంలో నివసించే చెంచు ఆదివాసీ నిరుపేద కుటుంబాల సామూహిక వివాహాలు నేడు అచ్చంపేటలో ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ మహోత్సవాన్ని తిలకించడానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, వనవాసి కల్యాణ పరిషత్ కేంద్ర, ప్రాంతీయ నాయకులు హాజరుకానున్నారని జిల్లా వనవాసి కల్యాణ పరిషత్ నాయకుడు వెంకటయ్య తెలిపారు. కళ్యాణానికి రెండు రోజుల క్రితమే ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. అంజనీమాత సేవా సమితి, దుర్గాభవాని మహిళా సంఘం సభ్యులు పెండ్లి తంతు ఏర్పాట్లలో పాల్గొంటున్నారు. సంఘ పరివార్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సహకరిస్తున్నారు.అచ్చంపేట పట్టణమంతా కాషాయ తోరణాలతో అలంకరించబడింది. చంద్రారెడ్డి గార్డెన్స్ లో జరిగే ఈ సామూహిక కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వనవాసి బంధువులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి వనవాసి నాయకులు లింగయ్య సహా ఇతర నాయకులు సమన్వయంతో పనులు నిర్వహిస్తున్నారు.



# ఇంటికి వెళ్లే రోడ్డు లేక రోడ్డున పడ్డ దంపతులు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా వెల్కటూర్ మండలం జగదేవపేటకు చెందిన కొర్రి పోచయ్య, పెద్దలక్ష్మి వృద్ధ దంపతులు తమ ఇంటికి వెళ్లే రోడ్డును కొందరు కబ్జా చేశారని తమ బాధను విన్నవించారు.గత రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేసినట్లు వృద్ధ దంపతులు తెలిపారు.సీఎం ఫోన్ చేసి చెబితేనే సమస్య పరిష్కరిస్తామని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు న్యాయం చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టరేట్ గేటు వద్ద వంటా వార్పుతో వృద్ధ దంపతుల నిరసన తెలిపారు.



# మత్తు పదార్థాల దుష్పరిణామాల పై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 25/ భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు 'చైతన్యం %-% డ్రగ్స్‌పై యుద్ధం' కార్యక్రమం లో భాగంగా శనివారం రామవరం సమీపంలోని ఏకలవ్య మోడల్ స్కూల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ సీఐ ప్రతాప్ హాజరై, విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్ సేవించడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, విద్యార్థులు అటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. భవిష్యత్తును నాశనం చేసే మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా, మంచి విద్యార్థులుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో మనీషా, ఏఎస్ఐ ఝాన్సీ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఇస్మాయిల్ అన్న గారి నూతన

## గృహప్రవేశానికి హాజరైన మాజీ కౌన్సిలర్లు


జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25( ప్రజా గొంతుక):గద్వాల పట్టణం లోగౌరవ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్న గారి గన్మెన్ ఇస్మాయిల్ గారి నూతన గృహప్రవేశానికి హాజరై వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలి యజేసిన మాజీ కౌన్సిలర్ అయ్యప్ప, జిన్నింగ్ మిల్ అధినేత డోకూరు నాగేష్ బాబు, తాజా మాజీ కౌన్సిలర్ తెలుగు శ్రీను ముదిరాజ్, నాగేందర్ యాదవ్, నెమలి కంటి రామాంజనేయులు పాల్గొన్నారు.



# పరమేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు.టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వర్ హెచ్ఆర్మోహన్.ఉప్పల్

ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి జన్మ దినం పురస్కరించుకొని వారిని నివాసంలో టిపిసిసి ఎస్సి సెల్ కన్వీనర్ హెచ్ఆర్ మోహన్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డికి శాలువ తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వర్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా ఆదివాసీ నాగులమ్మ జాతర.

ముఖ్య అదితి గా స్థానిక ఎమ్మెల్యే: పాయం వెంకటేశ్వర్లు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం, మండలం లో శనివారం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/25మండలం గల గొందిగూడెం, సంద్రాలబోరు, అమెర్డ గ్రామాల్లో నాగులచవితి సందర్భంగా ఆదివాసీల కుల దైవం అయిన నాగులమ్మ జాతర ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి పూజలు నిర్వహించి, దీనిలో భాగంగా వారు నిర్వయించిన అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశ పార్య పరంగా వస్తున్న ఆదివాసీ ఆచారాలను నిలబెట్టాలని మూలాలను మరవకూడదని తెలిపారు. కనుల పండుగ గా జరిగిన నాగులమ్మ జాతర ను నిర్వహించిన కమిటీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,ఓరుగంటి రమేష్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, భూరెడ్డి వెంకట్ రెడ్డి, శర్ఫుద్దిన్,ఎనిక రవి, పాయం సర్వేశారావు,చుంచు ఏకాంబ్రం,తెల్లం వీరభద్రం, కాక రాములు,పాయం బద్రమ్మ, కొమరం చిట్టెమ్మ,రావుల పల్లి నరసింహా రావు,శశికాంత్,గొల్లపల్లి నరేష్,విజయ్,షారుక్ పాషా,గ్రామస్తులు పాల్గొన్నారు

# నేరెళ్లలో పేకాట స్థావరంపై పోలీసులమెరుపు దాడి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 25 ప్రజా గొంతిక న్యూస్జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ధర్మపురి పోలీసుల సంయుక్తంగా దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని వారి వద్ద నుండి రూ.లక్షా 16 వేలు నగదు 5 సెల్ ఫోన్ లు స్వాధీన పరుచుకున్నారు.ఆడిన వారిపై కేసు నమోదు చేసినట్లుగా, తెలిపారు జూదం ఆడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని దాడులు కొనసాగుతాయని సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.



# అన్నదాన కార్యక్రమం

-జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 ( ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలం సద్దలోని పల్లి గ్రామం లోని శ్రీ స్వయంభు శ్రీ కృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమావాస్య రోజున ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు అలాగే సుదర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈవో పురేం దర్ ఆధ్వర్యంలో భక్తుల నుండి ఇచ్చిన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరియు అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి భక్తుల కు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. నేడు అన్నదాత: - తిమ్మాజి పల్లి గ్రామానికి చెందిన చిన్న నరసింహులు తండ్రికి నాగన్న వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి ఇచ్చిన ముక్కు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమంలో అర్చకు లు కృష్ణయ్య పాండురంగ స్వామి అన్నదాన కమిటీ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.



# మడక లో దింపుడు కల్లం భూమి రక్షణకు తహసీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం మడక గ్రామం లో మానేరు పక్కన స్మశాన వాటిక సమీపంలో గల దింపుడు కళ్ళం భూమిని అన్యాక్రాంతం కాకుండా నిరోధించాలని కోరుతూ మడక గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి గోశిక రాజేశం మరియు మడక గ్రామ మాజీ ఆదర్శ రైతు నోముల మాధవరెడ్డి ఓదెల తాసిల్దార్ కు ఫిర్యాదు సమర్పించారు.పూర్వ కాలం నుంచీ ఈ స్థలాన్ని ప్రజలు గ్రామ సామూహిక ప్రయోజనార్థం అంత్యక్రియల్లో భాగంగా దింపుడు కళ్ళం అవసరం కోసం ఉపయోగిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ప్రదేశంలో దుర్గమ్మ గుడి, మంచినీటి సరఫరా మోటారు, రోడ్డు సదుపాయాలు కూడా ఉన్నాయని వివరించారు. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు ఆ స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దింపుడు కల్లం భూమి ప్రజల అవసరాలకు, సంప్రదాయానికి సంబంధించినదని పేర్కొంటూ, దానిని రక్షించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, స్థలాన్ని గ్రామ ప్రజల పేరుతో శాశ్వతంగా రికార్డు చేయాలని కోరారు. అనధికార ఆక్రమణలు నివారించి, సామూహిక స్థలాన్ని కాపాడేందుకు తహసీల్దార్ తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



# నవంబర్ 13 లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి...

## జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం నవంబర్ 13 లోపు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ పరీక్షల విభాగం డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పదవ తరగతి, ఒకేషనల్, ఓ ఎస్సిస్సి మార్చి-2026 పరీక్షలు రాసే విద్యార్థులు ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 13 లోగా ఫీజు చెల్లించాలని తెలిపారు. రూ.50=00 ఫైన్ తో నవంబర్-29 వరకు, రూ.200=00 ఫైన్ తో డిసెంబర్-11 వరకు, రూ.500=00 లేట్ ఫీజుతో డిసెంబర్-29 వరకు ఫీజు చెల్లించవచ్చని , పరీక్ష ఫీజు, దరఖాస్తుల వివరాలు సంబంధిత స్కూల్ ప్రధానోపాధ్యాయులు వద్ద లభిస్తాయని తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు రూ.125=00, ఫెయిల్ అయిన విద్యార్థులు 3 సబ్జెక్టుల వరకు రూ.110=00, 3 కన్నా ఎక్కువ సబ్జెక్టులు రాసేవారు రూ.125=00 ఫీజుగా చెల్లించాలని, మిగతా వివరాలకు %ఒఒఒ.ఎంవ్.వశ్రీఖఅస్త్రుఊ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ సందర్శించాలని, నోటిఫికేషన్ లో సూచించిన ఫీజు కాకుండా అదనంగా ఫీజులు విద్యార్థుల నుండి వసూలు చేయరాదని, అలా వసూలు చేసిన పాఠశాలలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ ఆధికారి,డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

8
RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం26అక్టోబర్2025

# నేరం చేస్తే శిక్ష తప్పదు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,



జగిత్యాల జిల్లా అక్టోబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ నేర నియంత్రణలో, న్యాయస్థానాలలో న్యాయ నిరూపణలో జిల్లా పోలీసులు విశేష ఫలితాలను సాధిస్తున్నారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,ఐపీఎస్ తెలిపారు. ఈ సంవత్సరం జనవరి నుండి అక్టోబర్ వరకు జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించి న్యాయస్థానాల్లో 83 కేసుల్లో తీర్పులు వెలువడగా, వాటిలో 92 మంది నేరస్తులకు జైలు శిక్షలు,జరిమానాలు విధించబడ్డాయని ఎస్పీ వివరించారు."సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు. పోలీసులు, ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణ జరిపి న్యాయ నిరూపణతో శిక్షలు పడేలా చేస్తున్నాం. క్షణికావేశంలో చేసిన నేరాలకైనా న్యాయశిక్ష తప్పదు. అందరూ చట్టానికి లోబడేలా ప్రవర్తించాలి," అని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో మహిళలపై నేరాలు, మద్యం, గంజాయి, దొంగతనాలు, మోసపూరిత ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాలతో ప్రాసిక్యూషన్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా ప్రాసిక్యూషన్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు, ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా కేసుల పురోగతిని సమీక్షిస్తూ, తీర్పులు శిక్షల రూపంలో రావడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు పోలీసుల పట్ల నమ్మకం ఉంచి చట్టం పాటించేలా సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.న్యాయస్థానాల ద్వారా విధించబడిన జైలు శిక్షలు హత్య కేసు లో 20 మంది ని%శీ%దితులకు జీవిత జీవిత ఖైదులు మరియు వివిద కేసులో జైలు శిక్షలు 20 సంవత్సరాల జైలు శిక్ష 05 మంది ని%శీ%దితులు. 10 సంవత్సరాల జైలు శిక్ష 05 మంది ని%శీ%దితులు.7 సంవత్సరాల జైలు శిక్ష 09 మంది ని%శీ%దితులు.5 సంవత్సరాల జైలు శిక్ష 03 మంది ని%శీ%దితులు.4 సంవత్సరాల జైలు శిక్ష 01మంది ని%శీ%దితులు.3 సంవత్సరాల జైలు శిక్ష 08 మంది ని%శీ%దితులు.2 సంవత్సరాల జైలు శిక్ష 09 మంది ని%శీ%దితులు.1 సంవత్సరాల జైలు శిక్ష 06 మంది ని%శీ%దితులు.1 సంవత్సరం కన్న తక్కువ జైలు శిక్ష 26 మంది ని%శీ%దితులు. అని జిల్లా ఎస్పీ తెలిపారు



## రీమా రోష్ని వృద్ధాశ్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా పుట్టినరోజు వేడుకలు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్:: అక్టోబర్/25జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా తమ పుట్టిన రోజు వేడుకలు కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. తన పుట్టినరోజును దైవ సమానులైన వృద్ధుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, శనివారం ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి నూతన వస్త్రాలు, స్వీట్స్ అందించినారు. వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి, వృద్ధులతో కలిసి భోజనం చేసినారు. తన చిన్నతనం నుండి పెద్దలన్న వృద్ధులన్న చాలా గౌరవమని వారిని చూస్తూ ఉంటే మనసు చలిస్తుందని మానవత్వాన్ని మరిచిన కన్న బిడ్డలు తల్లిదండ్రులను అనాధలుగా వదిలిపెడుతున్నారని వారు లేనిదే మనము లేమని మనసులోని భావనాన్ని వ్యక్తపరిచినారు. ఇంతమంది వృద్ధులను చేరదీసి వారికి సకల సౌకర్యాలు అందిస్తు కష్ట సుఖాలను ఓర్చుకొని ఎంతో ఓపికతో ఆశ్రమ నిర్వహణాన్ని నడుపుతున్న వృద్ధాశ్రమ నిర్వాహకురాలని అభినందించినారు. ఇక్కడ వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచినారు. ఈ రోజును తన జీవితంలో మర్చిపోలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాల తల్లిని ప్రభాకర్ రావు దంపతులు మౌనిక ధనుంజయ, జైపాల్ ముఖర్జీ ఆశిష్ ఆశ్రమ నిర్వాహకులు షహనాజ్ బేగం మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించిన.పరిటాల సంతోష్ కుమార్





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం భద్రాచలం మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ కం,జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ ఆదేశాలతో మేరకు యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ మండలంలోని తేగడ, గొమ్ముగూడెం, గ్రామాలలోని రైతులను కలిసి వారికి సాగు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూక్కి దున్నే నాటి నుంచి పండించిన పంటను మార్కెట్లో అమ్మేదాకా వ్యవసాయానికి సంబంధించిన పలు చట్టాలు నియమాలు అమలులో ఉన్నాయని ఆయన అన్నారు. రైతులకు భూమి సమస్య ఉత్పన్నమైనప్పుడు. నాణ్యతలేని ఎరువులు నకిలీ పురుగు మందుల వల్ల నష్టం వాటిలినప్పుడు పంటల బీమా అందనప్పుడు మార్కెట్లో మోసం జరిగినప్పుడు ఇలా పలు సందర్భాలలో రైతులకు సాగు సాగు చట్టాలు అవసరమవుతాయని ఆయన రైతులకు అవగాహన కలిగించారు.కాబట్టి రైతులందరూ సాగు చట్టాలను తెలుసుకొని వాటిని వినియోగించుకోగలిగితే సాగు సాఫీగా సాగుతుందని సమస్య వచ్చినప్పుడు పరిష్కారం చేసుకోవడానికి రైతు చట్టాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన రైతులకు వివరించారు.ఈ ఈ కార్యక్రమంలో మద్ది లక్ష్మీనరసింహారెడ్డి గోగికార్ రామలక్ష్మణ్ ముసలి సతీష్ లంకల సాయిరాం రైతులు మహిళా రైతులు. తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు సందర్శించిన మంత్రి లక్ష్మణ్ కుమార్





జగిత్యాల జిల్లా అక్టోబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ సిద్ధిపేట జిల్లా మిట్టపల్లి మరియు ఎల్లుపల్లి గ్రామాలలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగామంత్రి గారు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమ రంగంలో తీసుకుంటున్న పలు అభివృద్ధి చర్యలను వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో, నిబంధనతో చదువుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి విద్యే మూలమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ప్రేరేపించారు.పాఠశాలలో వసతి సదుపాయాలు, భోజనశాల, తరగతి గదులు, ల్యాబ్‌లు, లైబ్రరీలను మంత్రి పరిశీలించి, అవసరమైన చోట్ల మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు అధికారులకు సూచనలు చేశారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు పార్టీ కార్యకర్తలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు



## మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

మనోహరాబాద్ 25అక్టోబర్(ప్రజా గొంతుక) పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం నాడు మెదక్ జిల్లా మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సుభాష్ గౌడ్ అధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ మనోహరాబాద్ పాఠశాలకి చెందిన 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులకు పోలీస్ శాఖ నిర్మాణం,విధులు, బాధ్యతలు,నేర నియంత్రణలో పోలీసుల పాత్ర,ప్రజా భద్రతలో పోలీసుల ప్రాధాన్యత,పోలీస్‌స్టేషన్‌లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ,స్టేషన్‌లో ఉపయోగించే ఆయుధాలు,షీటీమ్స్,సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు.అలాగే విద్యార్థులు పోలీస్ స్టేషన్ లోని వివిధ విభాగాలను సందర్శించి,పోలీసులు ఉపయోగించే సాంకేతిక పరికరాలు,రికార్డు నిర్వహణ విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మత్తు పదార్థాల జోలికి పోవద్దని విద్యార్థులకు సూచిస్తూ,విద్యార్థుల్లో పోలీసు సేవల పట్ల అవగాహన,గౌరవ భావం పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## తడిసిన మొక్క జొన్నలను,పత్తి ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం తుఫాను వలన పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, తడిసిన మొక్కజొన్నలను,పత్తి ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని లిసిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అఖిలభారత రైతుకుల సంఘం ఎస్కే ఉమర్ లు డిమాండ్ చేశారు.తుఫాను వల్ల తడిసిన మొక్కజొన్నలను, పత్తిని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో కొత్తగూడెం ఐఎఫ్టియు కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ అరు గాలం కష్టపడి చేతికొచ్చిన పంటను మిల్లులతో పట్టించి రోడ్డుపైన పోసిన మొక్కజొన్నలు అకాలంగా కురిసిన తుఫాను వల్ల తడిసి ముద్దయి మొలకెత్తయని అన్నారు. దీపావళి ఎల్లినాక తీద్దామనుకున్న పత్తి తడిసి నేలపాలు అయిందని మరోపక్క ఆరబెట్టిన పత్తులు కూడా తడిసిపోయాయని దీనితో రైతులు గుండె పగిలి తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు పాలకుల నిర్లక్ష్యం మరొకవైపు ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించాలని అధికారులతో సర్వేలు నిర్వహించాలని,తడిసిన మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని, మద్దతు ధరలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఏఐకేఎంఎస్ నాయకులు కొనసా వెంకటేశ్వర్లు బద్దం వెంకన్న సత్యం ఎర్రయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.



## దశ దిన కర్మకు హాజరైన మండల అధ్యక్షులు సిద్దెన రమేష్

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 25 అక్టోబర్ 2025.చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన ఎర్ర సుగుణమ్మ ఇటీవల మరణించగా ,ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ . కుటుంబ సభ్యులైన వెంకట్ రెడ్డి మల్లా రెడ్డి లను పరామర్శించారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి , మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ , మాజీ ఉప సర్పంచ్ ఊరుగొండ లింగస్వామి, దయ్యాల లింగమూర్తి, భూక్య బద్రు , బండి సారయ్య,భూక్య హనుమ,దామోదర్,చిరంజీవి , సూర్య, రాజు, గోన స్వామి,కడుదూరి రఘు తదితరులు పాల్గొన్నారు.



## పత్తి రైతు ఆందోళన వ్యక్తం టేకుల చెరువు రైతు తేజవత్ బద్రుఅతనిపత్తి

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/25చేన్ని సందర్శించిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ పత్తి రైతులు బతికే పరిస్థితి లేకుండా ఉందని ఈ సంవత్సరం పత్తి విత్తనాలు వేసిన దగ్గర నుండి ఒకటే వర్షాలు కురవడం వల్ల పత్తి చేలు ఊట పుట్టి పూర్తిగా దెబ్బతిన్నాయని రైతు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని, ఆవేదన చేస్తున్నారు పత్తి ఈ సంవత్సరం దళారి చేతిలో మోసపోయే పరిస్థితి ఉందని కింటపత్తి 4000 నుండి 4500 మాత్రమే రైతులకు ఇస్తున్నారుఅని అన్నారు 4000 నుండి 1500 కూలీలకు ఇవ్వాల్సి వస్తుందని రైతుకి మిగిలేది 3,500 దీంట్లో రైతు చేలో పెట్టుబడి పెట్టిన డబ్బులు పోవాలి చేలో రైతు చేసిన శాకిరి పోవాలి ఆ తర్వాత రైతుకు మిగిలేది శూన్యం, రైతుకు మిగిలే పరిస్థితి లేదని గగ్గోలు పెడుతున్నారు అందుకు సిసి ద్వారా పత్తి కొనుగోలు చేయాలని కింటాకి 8000 రూపాయలు ఉంటేనే రైతు బతికే పరిస్థితి ఉందని అన్నారు, అందుకు రైతుని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అధికారులు దళారులపై చర్యలు తీసుకోవాలని రైతు పండించిన పంటకి గిట్టుబాటు రేటు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గుంటక కృష్ణ , పాండవుల సైదమ్మ,తేజవత్ వసంత, ఇస్లావత్ నాగేశ్వరావు తేజవత్ రాకేష్ తేజావత్ సకురు తదితరులు పాల్గొన్నారు

# ఫైనాన్స్ వేధింపులు ఆపాలి




ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఇటీవల ఫైనాన్స్ బ్యాంక్ వేధింపులతో ఆత్మహత్యలు ఆత్మహత్యాయత్నాలు పెరుగుతున్న నేపథ్యంలో బాధితులకు అండగా సిపిఎం పార్టీ అనేక పోరాటాలు నిర్వహించి బ్యాంకు వేధింపులను చట్టబద్ధంగా అడ్డుకున్నాము.(ఉద్దేశపూర్వకంగా డబ్బులు ఎగగొట్టించడం మా ఉద్దేశం కాదు సమయానికి డబ్బులు అందక పరువు మర్యాదల కోసం ప్రాణాన్ని పణంగా పెట్టే పేదల తరపున మా పోరాటం) మీరు పర్సనల్ అవసరాల కోసం తీసుకున్న లోన్లు ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల వల్ల చెల్లించలేకపోతే, రికవరీ ఏజెంట్లు లేదా బ్యాంకు అధికారులు వేధిస్తే అది ఆర్బిఐ గైడ్‌లైన్స్‌కు విరుద్ధం. వెంటనే బ్యాంక్ నోడల్ ఆఫీసర్ లేదా ఆర్బిఐ ఓంబుడస్మాన్ కు ఫిర్యాదు చేయవచ్చు, అలాగే తీవ్రమైన వేధింపులైతే పోలీసులకు ఫిర్యాదు చేయండి.ఆర్థికంగా తిరిగి చెల్లించలేని స్థితిలో ఉంటే రక్షణ కోసం కోర్టులో కేసు దాఖలు చేయడం ద్వారా లీగల్ రక్షణ పొందవచ్చు, అప్పుడు కోర్టు స్టే ఆన్ రికవరీ ప్రొసీడింగ్స్ ఇవ్వగలదు. అవసరమైతే బ్యాంక్‌కు ఒక లీగల్ నోటీసు పంపించి వేధింపులు ఆపాలని హెచ్చరించవచ్చు. లేదా లోక్ అదాలత్ / సెటిల్మెంట్ ద్వారా చర్చించి చెల్లింపు పద్ధతిని మార్చించుకోవచ్చు.బ్యాంక్ లేదా రికవరీ ఏజెంట్లు రాత్రి వేళల్లో కాల్ చేయడం, కుటుంబసభ్యులకు లేదా పరిచయస్తులకు చెప్పడం, బెదిరించడం లేదా అవమానించడం ఇవన్నీ రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా (ఆర్ బి ఐ) గైడ్‌లైన్స్‌కు వ్యతిరేకం. ఇలా హరస్మెంట్ కి గురి అయ్యి చనిపోయిన వాళ్లు చాలా మంది ఉన్నారు కానీ మీరు వ్రాత పూర్వక ఫిర్యాదు బ్యాంక్ యొక్క నోడల్ ఆఫీసర్ / గ్రీవాన్స్ సెల్ లేదా ఓంబుడస్మాన్ మరియు పోలీసు కి పిర్యాదు చేయండి. లేదాజి కోర్టును ఆశ్రయించాలి అనుకుంటే సిద్ధం చేయించుకోవలసిన లీగల్ డాక్యుమెంట్స్ మీ లోన్ డిటైల్స్ (బ్యాంక్ పేరు, మొత్తం ఈఎంఐ వివరాలు) రెండు. రికవరీ ఏజెంట్ల కాల్స్ / మెసేజెస్ / బెదిరింపుల ప్రూఫ్స్ తొ మీ న్యాయవాది నీ సంప్రదించండి. ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకుల వేధింపుల నుండి మీకు అండగా నిలబడటం కోసం సిపిఎం పార్టీ సిద్ధంగా ఉంటుంది. ధన్యవాదాలు తో మందా సైదులుసిపిఎం మధిర మండల కార్యదర్శి..

# బోడ తండ పేరుతో నూతన బోర్డు ఏర్పాటు...




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 25 అక్టోబర్ 2025.బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్.గ్రామాలకు వెళ్లే రహదారుల వెంబడి తండ పేరుతో బోర్డులు లేకపోవడంతో వాహనదారులు కొన్నిసార్లు వారు చేరుకోవాల్సిన ఊరు దాటి వెళ్లి తిరిగి రావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. చెన్నారావుపేట మండలంలోని చెరువుకొమ్ము తండ గ్రామ శివారులోని బోడ తండ కు ఇదే తరహా పరిస్థితి ఏర్పడింది అంటూ తండ వాసులు తెలిపారు. వారి ఊరి పేరుతో బోర్డు లేకపోవడంతో కొన్నిసార్లు కొందరు ప్రయాణికులు వాహనదారులు వచ్చి వారి బోడ తండ అడ్రస్ ను అడుగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. తండ పేరుతో బోర్డు లేనందున ఈ సమస్య తలెత్తుతుందని తెలుసుకొని బోడ తండ యూత్ నాయకులు,తండ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ వద్దకు వెళ్లి పరిస్థితిని వివరించి బోడ తండా పేరుతో బోర్డు ఏర్పాటు చేయాలని అడగడంతో స్పందించిన బోడ మురళి నాయక్ తన సొంత ఖర్చులతో బోడ తండ పేరుపై నూతన బోర్డును ఏర్పాటు చేయించడం జరిగింది.సమస్య తెలిపిన వెంటనే స్పందించిన బోడ మురళి నాయక్ కి బోడ తండ ప్రజలు, యూత్ నాయకులు,వార్డ్ మెంబర్లు. తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో: గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ దంజ్య,మాజీ వార్డ్ మెంబర్ వాంకుడోతు శ్రీను, మాజీ కోఆప్షన్ నెంబర్ బోడ దంజ్య, మాజీ వార్డ్ మెంబర్ బోడ మంగిలాల్, వాంకుడోతు కిషన్, బోడ ఈర్య, జరుపుల నర్సు, బోడ రెడ్డి, యూత్ నాయకులు బద్రు, బోడ శ్రీనివాస్, రాజు, వెంకన్న, శ్రీనివాస్, శ్రీను, కిషన్, రాజేందర్, ప్రసాద్, అశోక్, సుమన్, రవి, భాస్కర్, రవి, రమేష్, తండ ప్రజలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.. వీరయ్య



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సిఐటియు నాలుగో భారీ బహిరంగ మహాసభ ఏపీఐఐసీ కాలనీ గ్రౌండ్ ఈసీఎల్ ,కాప్రా నందు నలుమూల నుండి విచ్చేసిన కార్మికులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు చుక్కారామయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగినది అనంతరం రాష్ట్ర అధ్యక్షులు చుక్కారామయ్య మాట్లాడుతూ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు చట్టాల ద్వారా ఎలాంటి అన్యాయం జరుగుతుంది దాని గురించి పూర్తి అవగాహన కార్మికులకు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే కేంద్ర ప్రభుత్వం పథకాల పట్ల ప్రతి ఒక్క కార్మికుడు అవగాహన కలిగి ఉండాలి. లేబర్ లైసెన్స్ కలిగి ఉండాలి. లేబర్ కార్డులు కలిగి ఉండాలి. ప్రతి ఒక్క కార్మికుడు ఆరోగ్య భీమా జీవిత, బీమాను ఏర్పాటు చేసుకోవాలి, ఎందుకంటే వారి కుటుంబానికి ఒక భరోసా ఏర్పడుతుంది అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండలం లోని బోడుప్పల్ కి చెందిన గౌతమ్ నగర్ ,రాజీవ్ నగర్ ,అంబేద్కర్ నగర్ భవన నిర్మాణ కార్మిక శాఖ అధ్యక్షులు చల్ల నరసింహయాదవ్ సహాయ కార్యదర్శి వేణు రాష్ట్రం నలుమూలల నుంచి కార్మికులు పాల్గొనడం జరిగినది.




# హిమేష్‌కు ఐదు లక్షలు మంజూరు చేసిన మంత్రి అడ్లూరి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ గత రెండు రోజుల క్రితం పిడుగుపాటుతో తీవ్రంగా గాయపడిన విషయం తెలుసుకున్న షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ శనివారం సాయంత్రం సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న హిమేష్‌ను పరామర్శించారు.హిమేష్ ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులనుంచి అడిగి తెలుసుకున్న మంత్రి, మెరుగైన చికిత్స అందించాలంటూ వైద్యులకు ఆదేశాలు జారీ చేశారు. “ఎంతటి ఖర్చైనా వెనకాడేది లేదు” అంటూ మంత్రి ఆసుపత్రి యాజమాన్యం ముందు స్పష్టంగా తెలిపారు.యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ పవన్‌కుమార్ గోరుకంటి తో మాట్లాడిన మంత్రి లక్ష్మణ్ హిమేష్ చికిత్సలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. అత్యవసర వైద్య సేవల కోసం వెంటనే రూ. 5 లక్షలు మంజూరు చేశారు.హిమేష్ పిడుగుపాటుతో గాయపడటం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. హిమేష్ తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ, “ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది, కలత చెందవద్దు” అని మంత్రి భరోసా ఇచ్చారు.




## బోడ తండ పేరుతో నూతన బోర్డు ఏర్పాటు...

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 25 అక్టోబర్ 2025.బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్.గ్రామాలకు వెళ్లే రహదారుల వెంబడి తండ పేరుతో బోర్డులు లేకపోవడంతో వాహనదారులు కొన్నిసార్లు వారు చేరుకోవాల్సిన ఊరు దాటి వెళ్లి తిరిగి రావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. చెన్నారావుపేట మండలంలోని చెరువుకొమ్ము తండ గ్రామ శివారులోని బోడ తండ కు ఇదే తరహా పరిస్థితి ఏర్పడింది అంటూ తండ వాసులు తెలిపారు. వారి ఊరి పేరుతో బోర్డు లేకపోవడంతో కొన్నిసార్లు కొందరు ప్రయాణికులు వాహనదారులు వచ్చి వారి బోడ తండ అడ్రస్ ను అడుగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. తండ పేరుతో బోర్డు లేనందున ఈ సమస్య తలెత్తుతుందని తెలుసుకొని బోడ తండ యూత్ నాయకులు,తండ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ వద్దకు వెళ్లి పరిస్థితిని వివరించి బోడ తండా పేరుతో బోర్డు ఏర్పాటు చేయాలని అడగడంతో స్పందించిన బోడ మురళి నాయక్ తన సొంత ఖర్చులతో బోడ తండ పేరుపై నూతన బోర్డును ఏర్పాటు చేయించడం జరిగింది.సమస్య తెలిపిన వెంటనే స్పందించిన బోడ మురళి నాయక్ కి బోడ తండ ప్రజలు, యూత్ నాయకులు,వార్డ్ మెంబర్లు. తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో: గ్రామ పార్టీ అధ్యక్షులు బోడ దంజ్య,మాజీ వార్డ్ మెంబర్ వాంకుడోతు శ్రీను, మాజీ కోఆప్షన్ నెంబర్ బోడ దంజ్య, మాజీ వార్డ్ మెంబర్ బోడ మంగిలాల్, వాంకుడోతు కిషన్, బోడ ఈర్య, జరుపుల నర్సు, బోడ రెడ్డి, యూత్ నాయకులు బద్రు, బోడ శ్రీనివాస్, రాజు, వెంకన్న, శ్రీనివాస్, శ్రీను, కిషన్, రాజేందర్, ప్రసాద్, అశోక్, సుమన్, రవి, భాస్కర్, రవి, రమేష్, తండ ప్రజలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గోవిందాపురంగ్రామానికిమంజూరైన సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన మండల విద్యుత్ శాఖ అధికారులు

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలుబోనకల్ మహా అక్టోబర్ బోనకల్ మండల కేంద్రంలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగింది. సబ్ స్టేషన్ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది గోవిందాపురం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని మండల విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించిరు .ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఐదు గ్రామాలు గోవిందాపురం, లక్ష్మీపురం, రామాపురం గార్లపాడు, తూటికుంట్ల గ్రామాల ప్రజలకు రైతుల పంట పొలాలకు విద్యుత్ ఆటంకం లేకుండా గ్రామ ప్రజల సమస్యను తెలుసుకొని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. గోవిందాపురం గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ప్రవీణ్ లైన్ మెన్ అర్జున్ మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు పుల్లయ్య.మనోజ్ కుమార్ సత్య. తిరుమలి సుబ్బారావు మరియు తదితరులు పాల్గొన్నారు.



# కాట్రపల్లి లో పశువైద్య శిభిరం

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 25) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామంలో స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ సునిల్ మరియు ప్రజ్వాల్ సంస్థ 105 తెల్లజాతి పశువులకు మరియు నల్లజాతి 60 జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయటం జరిగిందని డాక్టర్ సునీల్ తెలిపారు అనంతరం ప్రజ్వాల్ సంస్థ ప్రతినిధి రవిచందర్ మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేసుకొని మూగజీవాలను రక్షించు కోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగర్త పడాలని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్ బాబు , రవి మరియ మరియు సదానందం గ్రామ రైతులు వంకుడోతు దన్ సింగ్ వంకుడోతు. బాబూసింగ్ మీసరాగ%శీ%డ్ల స్వామి మీసరాగాండ్ల. సంపత్ జనగాం.మొగిలి పెద్దపల్లి పాణి ఒంటెరు ప్రసాద్ నవయుగ సొసైటీ డైరెక్టర్ ఒంటెరు. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం26అక్టోబర్2025

# కోనాపురం గ్రామంలో సైబర్ క్రైమ్, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 25 అక్టోబర్ 2025.–ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కర చారి, చెన్నారావుపేట వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, కార్యదర్శి ప్రమీల, సీసీ బాబు, హెచ్ఎం రవీందర్ పాల్గొన్నారు.వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలో శనివారం శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్ అలాగే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ: ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్క బ్యాంక్ ఖాతాదారులు చాలా జాగ్రత్తగ, అప్రమత్తంగా ఉండాలని, యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరలపై అవగాహన పొంది అప్రమత్తంగా ఉండాలని కోరారు.కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ: గ్రామాలలో యువకులతో పాటు సెల్ ఫోన్ వాడే ప్రతి ఒక్కరు పలు సందర్భాల్లో వాళ్లకు తెలియకుండానే తెలియని వ్యక్తులకు వ్యక్తిగత విషయాలు పంపిస్తున్నారని, వాట్సాప్ లో వచ్చే లింకులను నొక్కడం ద్వారా ఫోన్ హ్యాక్ కావడం కొన్ని సందర్భాల్లో డబ్బులు సైతం ప్రజలు పోగొట్టుకుంటున్నారని, ఇటీవల కాలంలో గ్రామంలో ఆన్లైన్లో షాపింగ్ పేరుతో ఒకరు డబ్బులు సైతం పోగొట్టుకున్న విషయాన్ని గుర్తు చేసి సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ: సెల్ ఫోన్ లో బెట్టింగ్ యాప్లు, వీడియో గేమ్లు, ఇతర మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి విద్యార్థులను యువకులను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారనీ కావున తల్లిదండ్రులు సెల్ ఫోన్ కు విద్యార్థులను దూరంగా ఉంచి చదువుపై దృష్టి సాధించేలా సహకరించాలని కోరారు. చైర్మన్ శోభారాణి మాట్లాడుతూ:ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ ల పేరుతో అమాయకమైన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి లక్షల రూపాయలు కాచేస్తున్నారని, కావున ప్రజలు గమనించి ఇలాంటి సందర్భాల్లో మీ సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని, డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతూ: అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి అకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ–వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి./ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కీమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి – ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సి.ఏ.లు హైమ, రమేష్, సుజాత, సంఘాల అధ్యక్షులు పుష్ప, సుజాత, శాంత కుమారి, వ్యవసాయ అధికారి శశి కుమార్, మినీ బ్యాంక్ నిర్వాహకురాలు మమత, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గణేష్, కళాకారులు రాజేందర్, మధు, మహిళా సంఘాల సభ్యులు, బ్యాంకు ఖాతాదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే తెలంగాణదినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



ఆత్మకూరు ప్రెస్ క్లబ్ సభ్యులు పెరుమాండ్ల శ్రీనివాస్ ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ (అక్టోబర్ 25) :సమాజంలో జరుగుతున్న పరిణామాలపై నాలుగవ కన్నుగా వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదని ఆత్మకూరు ప్రెస్ క్లబ్ సభ్యులు పెరుమాండ్ల శ్రీనివాస్ అన్నారు. ఏ పార్టీ రాజకీయ అయినా.ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని హితవు పలికారు.తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛ పై దాడి సరికాదని, అధికార పార్టీ నేతలు సంయమనం పాటించాలని మీడియాపై దాడులను ప్రోత్సహించటం సరికాదని వారికి హితవు పలికారు.

# పార్వతీ పరమేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో

జగిత్యాల జిల్లా అక్టోబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ ఈరోజు శివాంజనేయ కళ్యాణ మండపంలోఓడ్యాల వినీత వెలుగుమట్ల నివాసి. (గొల్లపెల్లి మండలం)ఈ అమ్మాయి వివాహం



కోసం8,648₹00 నగదు25%నస్ట% బియ్యంమొత్తం 10,148₹00వారి ఇంటి పరిస్థితి అర్థం చేసుకొని (తల్లి తండ్రి చనిపోయా రూ) నగదు సహాయం %=0%. 10,148₹00.మన సేవ సభ్యుల చే అందించాముఇది 53వ సహాయంసహాయం తీసుకున్న వారికి అందించిన దాతలకు మరియు పార్వతీ పరమేశ్వర సేవా సభ్యులకుపార్వతీ పరమేశ్వరుల ,ఆంజనేయ స్వామి %ల% సహస్ర లింగేశ్వర స్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పైన అవగాహన సదస్సు






ప్రజా గొంతుకన్యూస్ బోనకల్ మండల ప్రతినిధి // అంతోటి రవి ప్రసాద్ బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన మాదకద్రవ్యాల సేవనం – దుష్పరిణామాలు – నివారణ చర్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోనకల్ హాస్పిటల్ (పి హెచ్ సీ) డాక్టర్ వేముల ప్రవంతి హాజరయ్యా రు. డాక్టర్ ప్రవంతి విద్యాలయం ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల సేవనం యువతను నిర్వీర్యం చేస్తుందని ఆరోగ్యపరంగా, ఆర్థికంగా, కుటుంబపరంగా ఎన్నో సమస్యలకు గురి చేస్తుందని తెలిపారు . విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, వాటికి దూరంగా ఉంటూ మంచిగా చదువుకోవాలని మీ తల్లిదండ్రులకు , కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని, ఉత్తమ విద్యార్థులు ఎదగాలని సూచించారు. స్నేహితులు ఎవరైనా ఈ మాదకద్రవ్యాలు సేవిస్తున్నారని గ్రహించినప్పుడు వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వారి ప్రవర్తనలో వచ్చే తేడాలను గమనించడం ద్వారా మాదకద్రవ్యాల సేవనం జరుగుతుందో లేదో తెలుసుకోవచ్చని తెలిపారు, మాదకద్రవ్యం సేవనానికి అలవాటు పడిన వారికి ఎడిషన్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని వారి వ్యక్తిగత విషయాలను రహస్యంగా ఉంచుతారని తెలిపారు తెలియ మాన టోల్ ఫ్రీ నెంబర్ 14416 మరియు ఆంటీ నార్కొటింగ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ మాట్లాడుతూ మాదకద్రవ్య లను సేవనం ద్వారా విద్యార్థుల జీవితాన్ని నష్టపోతారని వాటికి దూరంగా ఉంటూ ఉన్నత చదువులు చదువుకొని మీరు అనుకున్న లక్ష్యాలను అందుకోవాలని తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు స్టూడెంట్ కౌన్సిలర్ కౌన్సిలర్ జి. జోనాథన్ బాబు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి.తిరుపతి రావు , మరియు ఆంటి నార్కోటిక్ కమిటీ సభ్యులు పి. లక్ష్మి కాంతం , వి. రామా కృష్ణ, జి. ప్రియ కుమార్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ. రాజేంద్ర కుమార్ , డి. పద్మావతి ,యం రమేష్, యస్. రాజేంద్ర , ఎ యు యం కృష్ణ, గ్రంధా పాలకులు ఏ .మోహన్ , యు డి సి మదర్ సాహెబ్, జస్వంత్, బుజ్జమ్మ , అరుణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తారనగర్ బాలాజీ మందిర్ లో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, అక్టోబర్ 25 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారనగర్ లోగల శ్రీ బాలాజీ మందిర్ లో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో జరిగిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నాయకులు ఎండీ ఇబ్రహీం, ఓర్సు వెంకటేష్, నటరాజ, మార్వాడి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా బీసీ జేఏసీ స్టీరింగ్ కమిటీ ఏర్పాటు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా కేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో వివిధ కుల సంఘాలతో బీసీ సంఘం అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన బీసీ జేఏసీ సమావేశంలో నూతన స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో అడక్ కమిటీ చైర్మన్ సేవెల్లి సంపత్,వైస్ చైర్మన్ ధర్మపురి శ్రీనివాస్,సహపోదారులు డా.కల్లుల్ లిక్షపతి,కంద రాములు,ముఖ్య నాయకులు మంగళంపల్లి రాజు,జాయ మల్లేష్,పందుగ హరీష్ ముదిరాజ్,కొత్తపల్లి అభినాష్, సింగిరి ప్రశాంత్ యాదవ్ లు మాట్లాడుతూ జనగామ జిల్లా బీసీ జేఏసీ తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాలకు దిక్సూచిగా ఈ కమిటీ పని చేయబోతోందని తెలిపారు.ఈ సమావేశంలో 20 కి పైగా బీసీ కుల సంఘాలు పాల్గొనగా ప్రతీ కుల సంఘం నుండి ఒక ప్రతినిధిని జిల్లా బీసీ జేఏసీ స్టీరింగ్ కమిటీలో భాగస్వామ్యం కల్పించారు.రాబోయే రోజుల్లో స్టీరింగ్ కమిటీ నిర్ణయం మేరకు జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు.



# ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు నిశాంత్‌రెడ్డి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన వోడ్యాల వినిత చిన్ననాడే తల్లిదండ్రులు ఇద్దర్ని కోల్పోయింది తనకి తన నానమ్మ లక్ష్మి అన్ని తానై చూసింది.వినితకి ఈ నెల 30వ తేదీన పెళ్లి కుదరగా తన మనవరాలి పెళ్లి చేసే స్తోమత తన వద్ద లేకా దాతల కోసం ఎదురు చూస్తున్నారని విషయం తెలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి స్పందించి వినితకి గ్రామ పెద్దల సమక్షంలో 10,000 రూపాయలు తన వివాహానికి అందజేయడం జరిగింది.

# గంజాయి తాగుతూ పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ బుగ్గారం మండలంలోని వెల్గొండ గ్రామ శివారులో శనివారం కమలాపూర్ గ్రామం ధర్మపురి మండలం అనే ఇద్దరు యువకులు గంజాయి తాగుతూదారా గమనించి పోలీస్ సిబ్బందితో అక్కడికి వెళ్లి పట్టుకున్నాం. ఈ ఇద్దరు వ్యక్తుల నుంచి 80 గ్రాముల గంజాయి పట్టుకొని, ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నాం. బుగ్గారం మండలంలో గంజాయి తాగిన, అమ్మిన, కలిగి ఉన్న చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. గంజాయి గురించి సమాచారాన్ని పోలీసులకు అందించాలని ఎస్సై సతీష్ తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# శిల్పారామంలో ఆకట్టుకుంటున్న గుజరాత్ హ్యాండీ క్రాఫ్ట్స్ ఉత్సవ్‌మేళా

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 25 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో నిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది.




అద్దాల డ్రెస్ మెటీరియల్స్, అజ్రాక్ బ్లాక్ ప్రింట్ బెడ్‌షీట్స్, బందీని చీరలు, పటోళ్ల చీరలు, తోలు సంచులు, కార్పెట్స్, మొదలైన వి ప్రత్యేక ఆకర్షణీయంగా ఉన్నాయి. అదేవిధంగా శనివారం సాయంత్రం హంపి థియేటర్ లో ప్రదర్శించిన పెండ్యాల సిద్ధి కౌండిన్య రమాకాంత్ గాత్ర కచేరి అలరించింది. వయోలిన్ పై అరుణ్ మృదంగంపై వరుణ్ రవిచందర్ సహకరించారు. వైదేహి సుభష్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, జతిస్వరం, రీతిగౌళ వర్ణం, పదం, స్వాతి తిరుణాల్ కీర్తనం, బృందావన సారంగీ తిల్లానా అంశాలను శ్రీకృతి, వైభవి, హాస్య, రిషిత, హాసవిత, మోక్షిత, లాస్య, మనస్విని, వంశిక, గాయత్రీ, లాస్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

# మంత్రులతో కలిసి.....ఇంటిఇంటి ప్రచారం నిర్వహించిన మిరియాల రాఘవరావు



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 25 (ప్రజాగొంతుక) : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల సందర్భంగా శనివారం యూసుఫ్‌గూడా, ఎర్రగడ్డ వెజిటబుల్ మార్కెట్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి వివేక్ లతో కలిసి కాంగ్రెస్ నాయకుడు



మిరియాల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ లు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల వివరాలు వివరిస్తూ, నవీన్ యాదవ్ ని గెలిపించడం ద్వారా ప్రజల భవిష్యత్తు మరింత బలపడుతుందని అన్నారు. అనంతరం మిరియాల రాఘవరావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ యువ నాయకుడు ప్రజలతో మమేకమై పనిచేస్తూ, జూబ్లీహిల్స్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తారని, ఐకమత్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని మరోసారి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో గాలి అనిల్, విష్ణుమూర్తి, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, కృష్ణ, యాదయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవీవిరమణ కార్యక్రమంలో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 25 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలాదేవి పదవీ విరమణ అభినందన సభలో ముఖ్య అతిధిగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, మాజీ



కార్పొరేటర్ సాయిబాబా పాల్గొన్నారు. శ్యామలాదేవి 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఆమె చేసిన కృషిని కొనియాడుతూ సాయిబాబా ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరంఉపాధ్యాయులందరూ సాయిబాబా ని సన్మానించి ఆయనకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సరిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి గారు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివరాజు, నరహరి, రాంభూపాల్ రెడ్డి, మాణిక్యం , %జీ%. శ్రీనివాస్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వీణమ్మ , సయ్యద్, %ఖూా% అధ్యక్షులు రామచందర్ ప్రధాన కార్యదర్శి మన్యంకొండ, శివ శంకర చారి, ఖాజాగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, మండలంలోని క్రియాశీల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా లో 4574 మందికి ఉద్యోగం పొందటం సంతృప్తినిచ్చింది



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్ అక్టోబర్ 25హుజూర్నగర్ పట్టణంలోని పెరల్ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాల కై ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న 40 వేల మంది అభ్యర్థులలో 20463 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, అందులో 3041 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన హుజూర్నగర్ లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మెగా జాబ్ మేళాకు ఆన్లైన్ ద్వారా 40 వేల మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, అయా విభాగాల వారిగా ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను వెల్లడించారు ఐటీ ,ఎడ్యు టెక్నాలజీ మరియు స్కిల్స్ ట్రైనింగ్ విభాగంలో ఇంటర్వ్యూలకు 5547 మంది అభ్యర్థులు హాజరు కాగా, 827 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,మరో 370 మంది అభ్యర్థుల ఉన్నత అర్హతల ఆధారంగా షార్ట్ లిస్ట్ జాబితాను రూపొందించామన్నారు. సర్వీస్ మొబైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో 3850 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 391 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని, 804 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టు చేశారన్నారు.మ్యానుఫ్యాక్చరింగ్ మరియు టెక్నికల్ రంగంలో 4520 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 610 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని.బ్యాంకింగ్ ఫైనాన్స్ మరియు ఇన్సూరెన్స్ విభాగంలో 2440 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా ,713 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు.ఫార్మా హెల్త్ కేర్ మరియు హాస్పిటాలిటీ విభాగంలో 2167 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 210 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని, మరో 195 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టును రూపొందించామని చెప్పారు ఆటోమొబైల్స్ రంగంలో 952 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా ,102 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,154 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టును సిద్ధం చేశామని తెలిపారు. లాజిస్టిక్ మరియు ఎయిర్ పోర్ట్ రంగంలో 1047 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా,188 మంది అభ్యర్థులు ఉద్యోగాలు కు ఎంపిక అయ్యారని,10 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టును రూపొందించినట్టు చెప్పారు.జాబ్ మేళాకు ఆన్ లైన్ ద్వారా 40 వేల మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా,20463 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు అయ్యారని, అందులో 3041 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,మరో 1533 మంది అభ్యర్థుల షార్ట్ లిస్ట్ జాబితాను రూపొందించినట్టు పునరుద్ఘాటించారు. ముందుగా జాబ్ మేళా ను రెండు రోజులు నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ ఇతర ప్రదేశాలలో జాబ్ మేళా నిర్వహించవలసి ఉన్న కారణంగా కొన్ని కంపెనీలు మాత్రమే ఆదివారం జాబ్ మేళాకు హాజరవుతున్న దృష్ట్యా ఆదివారం నిర్వహించదలచిన జాబ్ మేళాను వాయిదా వేసినట్లు స్పష్టం చేశారు. తిరిగి ఈ జాబ్ మేళాను ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. మారుముల ప్రాంతాలలో ఉండే యువత చాలా మంది ఇంజనీర్ చదివిన హైదరాబాద్ వెళ్ళి ఎలా జాబ్ పొందాలో తెలియక ఇబ్బంది పడ్డారని అందుకే హుజూర్నగర్ పట్టణంకి కార్పొరేట్ 259 కంపెనీ లు తీసుకొని వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించటం జరిగిందని ఈ రోజు చాలా మంది యువతి యువకులతో మాట్లాడితే ఇదే సమస్య చెప్పారని ఈ రోజు జాబ్ మేళా ద్వారా 3041 మందికి నియామక పత్రాలు ఇచ్చామని, 1533 మందిని షార్ట్ లిస్ట్ చేయటం జరిగిందని మొత్తం 4574 మందికి ఉద్యోగం పొందటంతో తాను సంతృప్తి చెందినానని నిరుద్యోగ సమస్య ను తగ్గించేందుకు ప్రజా ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు హుజూర్ నగర్ లో నిర్వహించిన జాబ్ మేళాను విజయవంతం చేయడంలో సహకారం అందించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులు,సిబ్బంది అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారుఈ సమావేశంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామరావు, చింతల లక్ష్మీనారాయణ రెడ్డి,తన్నీర్ మల్లికార్జున్, దొంగరి వెంకటేశ్వర్లు,కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం వస్తే సర్పంచ్ గా తప్పకుండా పోటీ చేస్తా.

గుండ్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బోల స్వామి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 25 :మెదక్ జిల్లా. శివంపేట మండలం, గుండ్లపల్లి గ్రామానికి చెందిన బొల్ల స్వామి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురకైన పాత్ర వహించి మండల వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందిన వ్యక్తిగా చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ పార్టీకి విధేయుడుగా ఉంటూ, పార్టీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కృషి చేస్తున్న బొల్ల స్వామి, పరోక్షంగా రాజకీయాలకు ఎనలేని సేవ చేయడంలో ముందు ఉండడం జరిగింది. మరి కాంగ్రెస్ ప్రభుత్వం ముగ్గురు పిల్లల నిబంధన తొలగించడంతో బొల్ల స్వామి ప్రత్యక్షంగా రాజకీయాలలో పాల్గొని గ్రామానికి,మండలానికి సేవ చేయడమే తన లక్ష్యం అంటున్నాడు. పార్టీలకు అతీతంగా, గ్రామంలోని ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ, తీర్చడంలో తన వంతు సహాయం చేస్తూ ఉంటాడు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడిగా, బిసి బిడ్డగా సర్పంచ్ గా పోటీ చేస్తానని పత్రిక ప్రకటనలో బొల్ల స్వామి తెలిపారు.




# గంజాయి తాగుతూ పట్టుబడిన ఇద్దరు యువకులు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ గ్రామ శివారులో మోతే విగ్నేష్,మోతె ఇంద్రకిరణ్ , కమలాపూర్ గ్రామం ధర్మపురి మండలం కు చెందిన ఇద్దరు యువకులు గంజాయి తాగుతూ పట్టుబడడం జరిగిందని జి.సతీష్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు. వీరి నుంచి 80 గ్రాముల గంజాయి పట్టుకొని, ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నాం. బుగ్గారం మండలంలో గంజాయి తాగిన, అమ్మిన, కలిగి ఉన్న చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. గంజాయి గురించి సమాచారాన్ని పోలీసులకు అందించాలని జి.సతీష్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.